ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -221 పేజీలు - 08 వెల - 04/-

బుధవారం 11 జూన్ 2025

# పారిశ్రామిక ప్రగతికి టాస్క్‌ఫోర్స్..

## సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక నిర్ణయం



- సీఎం చంద్రబాబు చైర్మన్, టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ కో-చైర్మన్
- 2047 నాటికి స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన ప్రధాన లక్ష్యం
- విశాఖలో టీసీఎస్ కేంద్రం, విమానయాన అభివృద్ధికి టాటాతో చర్చలు
- అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్
- రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి

**అమరావతి, జూన్ 10 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అగ్రగామిగా నిలపడంతో పాటు, ఆర్థిక ప్రగతిని వేగవంతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా, ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ కో–ఛైర్మన్‌గా ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. సభ్యులుగా సీఐఐ డీజీ చంద్రజీత్ బెనర్జీ, అపోలో ఆసుపత్రి వైస్ ఛైర్‌పర్సన్ ప్రీతారెడ్డి, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల, ప్రొఫెసర్ రాజ్‌రెడ్డి, సతీశ్ రెడ్డి, జీఎం రావు, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్, టీవీఎస్ మోటార్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, సీఎస్ విజయానంద్ ఉండనున్నారు. 'స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఆర్థికాభివృద్ధి టాస్క్‌ఫోర్స్'గా నామకరణం చేసిన ఈ బృందం.. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యూహరచన చేయనుంది. ఈ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి సీఎం చంద్రబాబు గతేడాది ఆగస్టులో టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో భేటీ అనంతరం ప్రకటన చేశారు. 2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నది తమ ప్రభుత్వ దార్శనికత అని ఆయన అప్పుడు స్పష్టం చేశారు. మిగతా 2లో...

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

## అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం

- ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ
- 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల
- కార్యక్రమంలో మాట్లాడిని కేంద్రమంత్రికిషన్ రెడ్డి



విజయవాడ, **జూన్ 10 ఆంధ్ర ప్రగతి** మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, మిగతాది 2లో...

# ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదల

- మే 3 నుంచి 9 వరకు జరిగిన పరీక్షలు
- నెల రోజుల్లోనే ఫలితాలను వెల్లడించిన ఏపీపీఎస్సీ
- నాలుగు వేల మందికి పైగా హాజరైన అభ్యర్థులు
- 1:2 నిష్పత్తిలో ఇంటర్వ్యూలకు ఎంపిక
- జూన్ 23 నుంచి 30 వరకు ఇంటర్వ్యూలు




# హామీల వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకే

- రాష్ట్రవ్యాప్తంగా 'సాక్షి' కార్యాలయాలపై దాడులు అప్రజాస్వామికం: జగన్
- కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై మాజీ సీఎం జగన్ ఆగ్రహం
- మహిళల గౌరవం పేరుతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపణ




# జగన్ ప్రభుత్వంలో సొంత చెల్లికే గౌరవంలేదు

- 'సంకరజాతి' అంటూ సజ్జల చేసిన వ్యాఖ్యలపై షర్మిల ఫైర్
- అమరావతి మహిళలపై సజ్జల వ్యాఖ్యలను ఖండించిన షర్మిల
- సజ్జల ఒక మూరు?డిలా మాట్లాడారని తీవ్ర విమర్శ



**అమరావతి, జూన్ 10 ఆంధ్ర ప్రగతి**

వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి మహిళల విషయంలో 'సంకరజాతి' అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలను ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. సజ్జల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ, మహిళలను కించపరిచేలా సజ్జల మాట్లాడటం ఆయన మూర?త్వానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. వైసీపీ పదే పదే తప్పులు చేస్తోందని ఆమె ఆరోపించారు.

ఈ సందర్భంగా షర్మిల తనపై జరిగిన సోషల్ మీడియా దాడిని కూడా ప్రస్తావించారు. "సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా తీవ్రమైన దుష్ప్రచారం చేశారు. మిగతాది 2లో...

# నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

## మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు

- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్




# ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు

- మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై చర్చ
- ఎస్సీ వర్గీకరణ, బీసీ జనగణనపై భారీ సభలకు సన్నాహాలు
- మోదీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్ఠానం సూచన



హైదరాబాద్ **జూన్ 10 ఆంధ్ర ప్రగతి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో సమావేశమయ్యారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఇటీవల పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టే వారికి శాఖల కేటాయింపు అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు. కొందరు ప్రస్తుత మంత్రుల శాఖలలో కూడా మార్పులు ఉండవచ్చనే ప్రచారం జరుగుతోంది. దీనిపైనా, ఇతర కీలక అంశాలపైనా ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. మిగతాది 2లో...

# సుమోటోగా కేసు నమోదు

- అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు..
- జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం
- మూడు రోజుల్లోగా చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశం
- అమరావతి ఉద్యమంలో మహిళా రైతులది కీలక పాత్రన్న కమిషన్
- మీడియా కథనాల ఆధారంగా ఎన్‌సీడబ్ల్యు చర్యలు




# ఉగ్రవాదం ప్రపంచ సమస్యే...

- : జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు
- అనేక ఉగ్రదాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయన్న కేంద్ర మంత్రి
- ఐరోపా పర్యటనలో భారత సంతతి ప్రజలతో విదేశాంగ మంత్రి జైశంకర్ సమావేశం
- కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా మార్చుకున్నాయన్న జైశంకర్



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## జగన్ ప్రభుత్వంలో సొంత చెల్లికే గౌరవంలేదు

**(మొదటి పేజి తరువాయి)**

నేను వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెనని, ఒక మహిళనని కూడా చూడకుండా నన్ను కించపరిచారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ అందరినీ తన అక్కాచెల్లెళ్లుగా సంబోధిస్తారని, కానీ ఆయన సొంత చెల్లికే కనీస మర్యాద దక్కడం లేదని విమర్శించారు. అలాంటప్పుడు రాష్ట్రంలోని ఇతర మహిళలను ఆయన ఎలా గౌరవిస్తారని షర్మిల ప్రశ్నించారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతల తీరుపై కూడా షర్మిల తన అసహనాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఒక మహాసముద్రంతో పోల్చిన ఆమె, అందులో మంచి వ్యక్తులతో పాటు కొంత చెత్త కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. "పార్టీ అభివృద్ధి పథంలో పయనిస్తుంటే, కొందరు దాన్ని కిందికి లాగే ప్రయత్నం చేస్తున్నారు. వారే పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడుతున్నారు" అని అన్నారు. పార్టీలో క్రమశిక్షణా కమిటీ ఉందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సొంత పార్టీపైనే దుష్ప్రచారం చేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని షర్మిల స్పష్టం చేశారు.

## సుమోటోగా కేసు నమోదు

### అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు.. జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం

అమరావతి **జూన్ 10 ఆంధ్ర ప్రగతి**

అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి ఛానెల్ డిబేట్ లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా పరిగణనలోకి తీసుకున్న కమిషన్, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీని ఆదేశించింది. ఈ మేరకు ఎన్‌సీడబ్ల్యూ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు ఒక లేఖ రాశారు.అమరావతి ప్రాంతంలో ఉద్యమిస్తున్న మహిళలపై జర్నలిస్టు కృష్ణంరాజు అనుచితంగా మాట్లాడారంటూ వచ్చిన ఆరోపణలను జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా ఖండించింది. ఇటువంటి వ్యాఖ్యలు మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని కమిషన్ అభిప్రాయపడింది. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు ముందుండి కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా కమిషన్ గుర్తుచేసింది.ఈ వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించి వివిధ మీడియా మాధ్యమాల్లో ప్రసారమైన కథనాలను ఆధారంగా చేసుకుని, ఎన్‌సీడబ్ల్యూ ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించినట్లు తెలుస్తోంది. జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యల విషయంలో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేస్తూ, మూడు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర డీజీపీని కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ తన లేఖలో ఆదేశించారు. కృష్ణంరాజు అమరావతిని 'వేశ్యల రాజధాని' అని వ్యాఖ్యానించడం తీవ్ర ఆగ్రహావేశాలకు గురిచేసింది. దీనికి సంబంధించిన కేసులో సాక్షి టీవీ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్ట్ చేయడం తెలిసిందే.

## ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు

**(మొదటి పేజి తరువాయి)**

ఈ సమావేశంలో మంత్రివర్గ కూర్పుతో పాటు రాష్ట్రంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలపైనా విస్తృతమైన చర్చలు జరిగాయి. ముఖ్యంగా, రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన అంశాలపై రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ సభలకు సంబంధించిన తేదీలను త్వరగా ఖరారు చేయాలని, వాటికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు.

తెలంగాణలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు వంటి అంశాలపై కాంగ్రెస్ అధినాయకత్వం ముఖ్యమంత్రికి పలు సూచనలు చేసింది. ముఖ్యంగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, పాలనా వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దిశానిర్దేశం చేశారు.

## పారిశ్రామిక ప్రగతికి టాస్క్‌ఫోర్స్..

**(మొదటి పేజి తరువాయి)**

ఈ లక్ష్య సాధనలో భాగంగా 2024 నవంబరులో ఈ టాస్క్‌ఫోర్స్ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక లక్ష్యాలు, దృష్టి సారించాల్సిన కీలక రంగాలపై చర్చించారు. ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రముఖులు, వివిధ రంగాల నిపుణులతో కూడిన ఈ టాస్క్‌ఫోర్స్.. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తుంది.మౌలిక సదుపాయాల కల్పన, నవ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)కు చేయూత, తయారీ రంగం అభివృద్ధి వంటి కీలక అంశాలపై ఈ టాస్క్‌ఫోర్స్ ప్రధానంగా దృష్టి సారిస్తుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాగే విశాఖలో టీసీఎస్ అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పడానికి, ఎయిర్ ఇండియా, విస్తారా విమానయాన సంస్థల ద్వారా రాష్ట్రంలో విమాన సేవలను మెరుగుపరచడానికి టాటా గ్రూపుతో భాగస్వామ్యం కుదుర్చుకునే అంశాలను కూడా ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తోంది.

# ఉగ్రవాదం ప్రపంచ సమస్యే...

### : జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు

ఉగ్రవాదాన్ని ప్రపంచ సమస్యగా పరిగణించాలని, కేవలం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశంగా చూడకూడదని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఐరోపా దేశాల పర్యటనలో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లలో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. చారిత్రకంగా చూస్తే, ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక ఉగ్రవాద దాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయని ఆయన ఆరోపించారు.బెల్జియంలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ కూడా జైశంకర్‌తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, భారతదేశ పురోగతి, దేశ సంపదను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జైశంకర్ వివరించారు.పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ, "ఉగ్రవాదం అనేది ఫలానా దేశానిది, మీది కాదు, నాది కాదు అని అనుకోవద్దు. ఇది ఒక ప్రపంచ సమస్య" అని ఆయన అన్నారు. మీడియా కూడా కొన్నిసార్లు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని, భారత్-పాకిస్థాన్ సమస్యను ద్వైపాక్షిక అంశంగానో లేదా కశ్మీర్ సమస్యగానో చూపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు."వాస్తవానికి ఉగ్రవాద సమస్య ఇతర దేశాలకు భిన్నంగా ఉంటుంది. కొన్ని సంస్థలు ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కానీ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా పెట్టుకుని నిర్వహిస్తున్నాయి" అని జైశంకర్ తీవ్రంగా విమర్శించారు. ఐరోపాలోని ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు.

"యూరప్‌లో కూడా ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయి. కానీ, దానిని రెండు దేశాల మధ్య అంశంగా ఎవరూ చూడరు. వారి పొరుగు దేశాల్లో ఏదీ ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా పెట్టుకోలేదు. ఇది ఏ రెండు దేశాలకు సంబంధించిన అంశమని నేను భావించడం లేదు. ఉగ్రవాదం కేవలం భారత్‌కు సంబంధించిన సమస్యే కాదు. గత 20-30 ఏళ్లుగా గమనిస్తే, చాలా ఉగ్రదాడుల మూలాల దర్యాప్తులు పాకిస్థాన్‌లోకి వచ్చి ఆగిపోతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.

**అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు**

అంతకుముందు ఫ్రాన్స్‌లో పర్యటించిన జైశంకర్, అమెరికాతో వాణిజ్యపరమైన అంశాలపై కీలక ప్రకటన చేశారు. అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై విధించిన టారిఫ్‌ల సస్పెన్షన్ గడువు ముగిసేలోపే ఆ దేశంతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకుంటామని ఫ్రాన్స్‌కు చెందిన 'లా ఫిగారో' పత్రికకు వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 2న భారత్‌పై అమెరికా 26 శాతం టారిఫ్‌లు విధించగా, ఆ తర్వాత దానిని జులై 9 వరకు సస్పెండ్ చేసింది. వాస్తవానికి ఏప్రిల్ 2 నుంచే ద్వైపాక్షిక చర్చలు ప్రారంభించినట్లు జైశంకర్ తెలిపారు.

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

**(మొదటి పేజి తరువాయి)**

నీతి నిజాయితీతో ఒక సమర్థవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు- పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆఐఃఃూ ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ- బచావో - బేటీ- పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్‌ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోడీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ కేవలం అభివృద్ధి చెందిన భారత దేశమే కాదు ప్రతి సామాజికవర్గం ఎదుగుదల సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో దేశాన్ని పాలించగల సత్తా ఉందని ప్రజలు భావించి బీజేపీకి భారీ విజయాన్ని అందించారని చెప్పారు. సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్‌తో అన్ని లక్ష్యాలని ఛేదించాలనే ఉద్దేశంతో మోదీ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. దేశంలో అవినీతి రహిత పాలన ఉండాలని ప్రజలు భావించి బీజేపీని గెలిపిస్తున్నారని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. ఆంధ్రరాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలని ఇబ్బందులకి గురి చేశారని పురందేశ్వరి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతోందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించటం అలాగే రాజధాని నిర్మాణం కోసం నిధులు కేటాయించారని పురందేశ్వరి పేర్కొన్నారు.

----------------

# హామీల వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకే

రాష్ట్రవ్యాప్తంగా సాక్షి మీడియా కార్యాలయాలపై వ్యవస్థీకృత దాడులు జరుగుతున్నాయని, ఇది అప్రజాస్వామికం అని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఇవి ప్రజాస్వామ్యంపై ఉద్దేశపూర్వకంగా, పథకం ప్రకారం జరుగుతున్న దాడులని ఆయన అభివర్ణించారు. సాక్షి టీవీ యాంకర్, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ ను జగన్ ఖండించారు. సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేయగా, మంగళవారం గుంటూరులోని కోర్టు ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. సాక్షి చానల్లో కొమ్మినేని వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఓ కార్యక్రమంలో అమరావతి ప్రాంత మహిళలపై కించపరిచేలా మాట్లాడారన్నది ఆయనపై ఉన్న ఆరోపణ. అయితే, కొమ్మినేని ఎప్పుడూ అనని మాటలను ముఖ్యమంత్రి చంద్రబాబు వక్రీకరించి, ఆయనపై తప్పుడు కేసు బనాయించి, అక్రమంగా అరెస్ట్ చేయించారని జగన్ ఆరోపించారు."మహిళల గౌరవాన్ని కాపాడే నెపంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం టీడీపీ మూకలు పలు జిల్లాల్లోని సాక్షి యూనిట్ కార్యాలయాలను ధ్వంసం చేశాయి. ఇది మహిళల పట్ల ఆందోళనగా చిత్రీకరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య తప్ప మరొకటి కాదు" అని జగన్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు, ఆయన బావమరిది బాలకృష్ణ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఈ సందర్భంగా జగన్ ప్రస్తావిస్తూ, వారి నైతికతను ప్రశ్నించారు. "కోడలు అత్తగారిని కాకుండా భర్తనే ఇష్టపడుతుంది కదా అని మీరొకసారి అన్నారు. మీ బావమరిది అయితే అమ్మాయి కనిపిస్తే ముద్దయినా పెట్టాలి లేదా కడుపైనా చేయాలి అన్నారు. మహిళలను గౌరవించే విషయంలో ఇవి మీ ప్రమాణాలు!" అని జగన్ రాశారు.తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలు, బాలికలకు భద్రత, న్యాయం కల్పించడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని మాజీ సీఎం ఆరోపించారు. అనంతపురంలో అదృశ్యమై, ఆ తర్వాత దారుణంగా హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి కేసులో అధికారులు సత్వర చర్యలు తీసుకోలేదని ఆయన ఉదహరించారు. అలాగే, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో 9వ తరగతి బాలికను 14 మంది ఆరు నెలలుగా బ్లాక్‌మెయిల్ చేసి అత్యాచారం చేసినా పోలీసులు ఆమె ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేదని ఎత్తి చూపారు."కేవలం ఏడాది టీడీపీ పాలనలో 188 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలు జరిగాయి, వారిలో 15 మంది హత్యకు గురయ్యారు. వేధింపులు, హింసకు సంబంధించిన వందలాది కేసులు శిక్ష పడకుండానే మిగిలిపోయాయి" అని జగన్ పేర్కొంటూ, ఇది శాంతిభద్రతల పూర్తి వైఫల్యమని అన్నారు.

టీడీపీ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, ప్రజా భద్రతను నాశనం చేసిందని కూడా ఆయన ఆరోపించారు. "ఓట్లు దక్కించుకోవడానికి 'సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' వంటి బూటకపు హామీలిచ్చారు, కానీ అధికారంలోకి వచ్చాక ప్రతీ హామీని మోసం చేశారు. ప్రజలు ఇప్పుడు మిమ్మల్ని విఫలమైన, అవినీతిపరుడైన, అసమర్థ ముఖ్యమంత్రిగా చూస్తున్నారు" అని జగన్ విమర్శించారు.జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి చంద్రబాబు ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు, మీడియా మానిప్యులేషన్‌ను ఉపయోగించి అబద్ధాలు ప్రచారం చేస్తూ, ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని జగన్ ఆరోపించారు. "చంద్రబాబు గారూ, మీ డైవర్షన్ పాలిటిక్స్ ఎప్పటికీ పనిచేయవు. ప్రజలు గమనిస్తున్నారు, వారు మిమ్మల్ని నిలదీస్తారు" అని ఆయన హెచ్చరించారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదల

**జూన్ 10 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1 సర్వీసుల భర్తీ ప్రక్రియలో కీలక ఘట్టం పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఏడాది మే నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ మెయిన్స్ పరీక్షలను నిర్వహించగా, సుమారు నాలుగు వేలకు పైగా అభ్యర్థులు హాజరయ్యారు.

పరీక్షలు ముగిసిన నెల రోజుల వ్యవధిలోనే ఏపీపీఎస్సీ ఎటువంటి జాప్యం లేకుండా మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేసి ఫలితాలను ప్రకటించడం గమనార్హం. ఎంపికైన అభ్యర్థుల జాబితాను కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.

మెయిన్స్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో మౌఖిక పరీక్షలకు (ఇంటర్వ్యూలకు) ఎంపిక చేసినట్లు ఏపీపీఎస్సీ వర్గాలు తెలిపాయి. ఈ ఇంటర్వ్యూలను జూన్ 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది. ఇంటర్వ్యూలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, కాల్ లెటర్లను త్వరలోనే అభ్యర్థులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రక్రియ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-1 స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నారు. అభ్యర్థులు తదుపరి సమాచారం కోసం ఎప్పటికప్పుడు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

### మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు

### చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు

### భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్

హైదరాబాద్ **జూన్ 10 ఆంధ్ర ప్రగతి** ఐకాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 11 జూన్ 2025

## ఈదురు గాలులకు భారీగా అరటి, పప్పాయి పంటలు నేల పాలు.



**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 10:** మహానంది మండలం, అల్లినగరం,శ్రీ నగరం ప్రాంతంలో నిన్న వీచిన ఈదురుగాలికి,వర్షానికి భారీగా అరటి పప్పాయి, పంట నష్టం ఈ యొక్క ఈదురుగాలుల దెబ్బకు నష్టపోయిన అరటి పప్పాయి పంటలను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రభుత్వం వెంటనే మహానంది మండలానికి అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులను పంపించి నష్ట పరిహారం అంచన వేసి వెంటనే రైతులకు నష్టపరహం అందించాలని చెప్పి న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి రామచంద్రుడు, జిల్లా నాయకుడు పుల్లా నరసింహులు, ఆ ప్రాంత రైతులు పాల్గొనడం జరిగింది.

## జన సైనికునికి ఆర్థిక సహాయం.



**ఆంధ్రగతి నంద్యాల జూన్ 10:** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండలం గుంతకందాల గ్రామంలో జనసేన కార్యకర్త సురేంద్ర గుండెపోటుతో మరణించారు. ఈ విషయం సమాజసేవకుడు బ్లడ్ అచ్చు నంద్యాల టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ కి తెలియజేశారు. వెంటనే సుధాకర్ స్పందించి గుంతకందాల గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని ఏ అవసరం వచ్చినా తమని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పబ్బతి రవి, సందీప్, మార్టిన్ అశోక్, ఎర్ర సాని మహేష్, మహానంది మండల నాయకులు మారెడ్డి రామయ్య, మల్లికార్జున, వీర మహిళలు ప్రవళిక, సుకన్య , గుంతకందాల జనసేన నాయకులు మల్లికార్జున, తేజ, చంద్ర నాయక్, నవీన్, మల్లి నాయక్, జగదీష్, వంశీ, విజయుడు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాగేశ్వరరావు యాదవ్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 10:** కర్నూల్ డిస్టిక్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి చైర్మన్ గా ఎన్నికైన నాగేశ్వరరావు యాదవ్ మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని వారి నంద్యాల క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం నియోజకవర్గ పరిశీలకులు పోతురాజు రవి కుమార్ తో పలు రాజకీయ అంశాలపై వారి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏ.వి.ఆర్ ప్రసాద్ , డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి.

**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 10:** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆత్మకూరు సీడీపీవో కోటేశ్వరీ తెలిపారు. మంగళవారం మహానంది మండలంలోని అబ్బిపురం, తిమ్మాపురం గ్రామాల్లో కిషోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమాలలో భాగంగా కిశోర బాలికలు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్యవివాహాల రహిత గ్రామాలుగా చేసే బాధ్యత మన అందరి మీదా ఉందన్నారు. విద్య,ఆరోగ్యం,ఆన్లైన్ మోసాలు,బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించామన్నారు. అనంతరం కిశోర బాలికలకు కల్చరల్ ఆక్టివిటీస్ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఐసిడిఎస్ సూపర్వైజర్లు తోట.కవిత, కుమారి, వెల్ఫేర్ చంద్ర కాంత్,డిజిటల్ అసిస్టెంట్ జహీర్, పంచాయతీ సెక్రెటరీ దివ్య, ఏఎన్ఎం అరుణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మా కుమారుడు కనిపించడం లేదు.



**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 10:** మా కుమారుడు కనిపించడం లేదని మండలంలోని మసీదుపురం గ్రామానికి చెందిన దూదేకుల ఫకీరా అనే వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. మాకు ఇద్దరు మగ సంతానం అని రెండవ కుమారుడైన 26 సంవత్సరాలు కలిగిన సర్దార్ గత రెండున్నర సంవత్సరాల క్రితం ఉద్యోగరీత్యా బెంగళూరు వెళుతున్నానని చెప్పి వెళ్లిపోయారని ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇంతవరకు ఆచూకీ లేదని తిరిగి ఇంటికి/ స్వస్థలానికి రాలేదని ఎలాంటి ఫోన్ కూడా పనిచేయడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయునిలో మంగళవారం ప్రత్యేకంగా రాహు,కేతు పూజలు..!

### -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**ఆంధ్ర ప్రగతి పాణ్యం జూన్ 10**

పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకటేష్ శర్మ, నాగ శేషఫణి శర్మ, కంపమల్ల శివ స్వామి శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, కావీటి లక్ష్మీ రమణ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఇక్కడ ప్రతి మంగళవారం ప్రత్యేకంగా రాహు కేతు పూజలు, సంతానం లేని వారు, కళ్యాణం కాని వారు, ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఉన్నవారు 108 ప్రదక్షిణాలు చేసి స్వామివారిని దర్శించుకుంటే వారి కోరికలు కచ్చితంగా నెరవేరుతాయని భక్తుల నమ్మకం. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

## జిల్లా స్థాయి బాక్సింగ్ విజేతలకు అభినందన

### . సబ్ జూనియర్ బాక్సింగ్ జిల్లా స్థాయి చాంపియన్ షిప్ లో 11 పతకాలు సాధించిన నంద్యాల పట్టణ క్రీడాకారులు

### క్రీడలలో నిరంతర సాధనే విజయ రహస్యం: డాక్టర్ రవి కృష్ణ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 10:**

గత ఆదివారం కోవెలకుంట్లలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్ నిర్వహణలో జరిగిన సబ్ జూనియర్ జిల్లా స్థాయి బాక్సింగ్ టోర్నమెంట్లో నంద్యాల పట్టణానికి చెందిన 11 మంది బాలలు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన బాలలు సర్దార్, షానవాజ్ ఖాన్ శిక్షణలో తర్ఫీదు పొందారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కర్నూలు ఉమ్మడి జిల్లా ఒలింపిక్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ విజేతలకు జ్ఞాపికలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నిరంతర సాధన క్రీడలలో విజయానికి కీలకమన్నారు. సబ్ జూనియర్ జిల్లా స్థాయి విజేతలు రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో పతకాలు సాధించి నంద్యాల జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నంద్యాల జిల్లాలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మహబూబ్ బాషా, ఫయాజుద్దీన్ లకు బాక్సింగ్ క్రీడ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్,కోచ్ లు సర్దార్, షానవాజ్ ఖాన్, జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, కళారాధన సంయుక్త కార్యదర్శి డి సి పి శర్మ, కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి పాల్గొన్నారు. పతకాలు సాధించిన బాలలు:మంజునాథ్ చిన్నలాలు గోల్డ్ మెడల్స్ సాధించగా, శశిధర్ రెడ్డి, తన్వీర్, ప్రణీత్, ప్రణతి సాయి సిల్వర్ మెడల్స్ సాధించారు. అజయ్ రాజు, నవనీత్, నవనీత్, మణికంఠ, మహీధర బ్రాంజ్ మెడల్స్ అందుకున్నారు.



బాక్సింగ్ జిల్లా స్థాయి టోర్నమెంట్ లో విజేతలకు జ్ఞాపికలు అందించి అభినందించిన డాక్టర్ రవి కృష్ణ , లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్ తదితరులు.,

## కొణిదెల గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధులతో రూ. 50 లక్షల ఆర్థిక సహాయం

### నిర్మాణ పనులు నాణ్యతతో నాలుగు నెలల్లో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 10:**

నందికొట్కూరు మండలంలో ఉన్న కొణిదెల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తన సొంత నిధుల నుంచి రూ. 50 లక్షల చెక్కును మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం నంద్యాల కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ చెక్కును జిల్లా రెవెన్యూ రెవెన్యూ అధికారి (డిఆర్ఓ), కలెక్టరేట్ పరిపాలన అధికారి (ఏఓ), సెక్షన్ సూపరింటెండెంట్ లకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ నిధులను గ్రామ అభివృద్ధి పనులకు వినియోగించాల్సిందిగా సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నందికొట్కూరు శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కోరిన మేరకు, తమ ఇంటి పేరు కలిగిన కొణిదెల గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించారు. స్వయంగా తన వ్యక్తిగత నిధుల నుంచి రూ. 50 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి, అందుకు అనుగుణంగా నిధులు విడుదల చేశారు," అని పేర్కొన్నారు. అలాగే గ్రామానికి పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. గ్రామస్తుల అభ్యర్థనల ప్రకారం, ప్రస్తుతం గ్రామంలో ఉన్న 20, 60 కే ఎల్ ఓహెచ్ఆర్ (ఓవర్ హెడ్ రెజర్వాయిర్) ట్యాంకులు చాలా పాతవిగా ఉండటం, వాటి నిర్వహణ కష్టంగా మారటం వల్ల నీటి సమస్యలు తలెత్తుతున్నాయని నివేదికలు అందినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, సింగిల్ విలేజ్ స్కీమ్ క్రింద 90 కే ఎల్ సామర్థ్యం గల ఓహెచ్ఆర్ ట్యాంకు ఏర్పాటు చేయడమే కాకుండా, గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు రూపొందించబడ్డాయని కలెక్టర్ వివరించారు. ఇలాంటి అభివృద్ధి పనుల నాణ్యతా ప్రమాణాలను కాపాడుతూ, ఎలాంటి ఆటంకాలు లేకుండా నాలుగు నెలలలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



ఇదే సందర్భంగా ఆమె ఇటీవల ఉమ్మడి కర్నూలు జిల్లా పూడిచెర్ల గ్రామంలో ఫారంపాండ్స్ నిర్మాణ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న తరువాత, నందికొట్కూరు ఎమ్మెల్యే వినతిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి తన సామాజిక బాధ్యతను చాటుతూ తన పుట్టిన ఇంటి పేరుతో ఉన్న గ్రామం అభివృద్ధికి ముందుకొచ్చారని, ఇది ఒక ప్రేరణాత్మక చర్యగా నిలిచే అవకాశముందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. డిఆర్ఓ రాము నాయక్, ఏఓ రవికుమార్, సెక్షన్ సూపర్డెంట్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆర్డర్లను లెక్క చేయని భూ ఆక్రమ దారులు.



**ఆంధ్ర ప్రగతి రుద్రవరం జూన్ 10:**

నంద్యాల జిల్లా రుద్రవరం మండల కేంద్రంలో గతంలో వైసిపి ప్రభుత్వం లో ఉండి దౌర్జన్యాలకు పాల్పడుతూ కోర్ట్ ఆర్డర్ల ను సైతం లెక్కచేయకుండా నేను చెప్పిందే వినాలి అంటూ దౌర్జన్యాలకు కాలు దువ్వి రౌడీల లాగా వ్యవహరిస్తూ ఉన్న పట్టించుకునే వారే లేరు.కోర్టును ఆశ్రయించగా %ూూ% 815/2021 సంవత్సరంలో ఇంజక్షన్ ఆర్డర్ (టిల్ ఫర్ ఆర్డర్)పొంది ఆపై 22769/2024 న హైకోర్టు ఆర్డర్ ను పొందిన రుద్రవరం గ్రామానికి చెందిన కమతం రామచంద్రారెడ్డి తండ్రి తాటి రెడ్డి లను ప్రభుత్వం మారిన పాత వాసన పోలేదన్నట్టు నేటికి వారిపై దౌర్జన్యాలు దాడులు చేస్తున్నారని,వారి పిత్రుర్జితమైన పొలంలో వారిపై చేసిన దాడులను ఫోటోలతో కోర్టును ఆశ్రయించగా వారిపై కోర్టు ధిక్కరణ కింద ప్రైవేట్ కేసు నమోదు చేయడం జరిగింది. అయినా కూడా వారి వ్యవహార శైలి మారలేదు. అదే పొలంలో మరల ఈరోజు బుధవారం జూన్ 2025 తేదీన ట్రాక్టర్ తో టిల్లర్ కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా పొలం యజమానుల పై అత్యాయత్నం ప్రయత్నం కూడా చేస్తున్నట్లు సమాచారం ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అక్రమదారులు కోర్ట్ ఆర్డర్లను లెక్కచేయకుండా గుండా లాగా వ్యవహరిస్తున్నారని కోర్టుకు విలువ లేదా కోర్టు ఆర్డర్ లకు విలువ లేదా అంటూ బాధితులు వాపోతున్నారు.తమ పొలాన్ని అక్రమంగా చదును చేసి పొలాన్ని దున్నుతున్నారని వెంటనే వీరి పై కఠిన చర్యలు తీసుకొని న్యాయాన్ని సంరక్షించాలని అక్రమార్కుల బారి నుండి తమ పొలాన్ని కాపాడాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం.

## -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 10:** జూన్ 10 న భారత దేశం నామాతృభూమి ప్రతిజ్ఞ రచయిత శ్రీ పైడిమర్రి వెంకటసుబ్బారావు జయంతి సందర్భంగా మరియు జూన్ 10 న స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో శ్రీ పైడిమర్రి వెంకటసుబ్బారావు గారి జయంతి మరియు స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూలిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.1) శ్రీ పైడిమర్రి వెంకటసుబ్బారావు జూన్ 10, 1916 జన్మించారు.నల్గొండ జిల్లా, అన్నెపర్తికి చెందిన రచయిత మరియు బహుభాషావేత్త. భారత జాతీయ ప్రతిజ్ఞ భారతదేశం నా మాతృభూమి...రచయిత.ఆయన 1962లో విశాఖపట్నం ట్రెజరీ అధికారిగా ఉన్నపుడు ఈ ప్రతిజ్ఞ తయారు



చేశాడు. మన విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడానికి గేయాలుంటే బాగుంటుందని భావించాడు. పలు రచనలు చేసిన అనుభవంతో ఆ ఆలోచనకు రూపమివ్వడం మొదలుపెట్టాడు. ప్రతిజ్ఞకు పదాలు కూర్చాడు. 1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయనిపుణుడు మహ్మద్ కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహామండలి సమావేశం జరిపినపుడు జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. తరువాత దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించి 1965 జనవరి 26 నుంచి దేశమంతటా చదువుతున్నారు.వారు 13-8-1988 స్వర్గస్తులైనారు.2) స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడైన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జూన్ 2, 1889 జన్మించారు.ఈయన గొప్పసాహసికుడు, కవి,గాయకుడు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆంధ్ర దేశం అంతా తిరిగి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రచారం చేశాడు. నిషేధాన్ని ఉల్లంఘించి బరంపురంలో ఉపన్యాసం చేసినందుకు ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించాడు.తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాలకృష్ణయ్య కృషి చేశాడు. 'సాధన' అనే పత్రిక నడిపాడు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు - తోలుబొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు,కీలుగుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర,జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు -మొదలగునవి. గుంటూరులోని సభలో "ఆంధ్ర రత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. జూన్ 10, 1928 లో 40వ ఏటనే గోపాలకృష్ణయ్య మరణించాడు.ఇలాంటి స్వాతంత్ర్యసమరయోధుల అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# అత్యాచారాలు అఘాయిత్యాలను అరికట్టడంలో కూటమి ప్రభుత్వ విఫలం.

## -నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం శాంతియుత ర్యాలీ.

## - వైఎస్ఆర్సిపి మహిళా విభాగం నేతలు.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 10:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రోజురోజుకు మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు, దాడులను నియంత్రించలేకపోయారని, కూటమి ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ నంద్యాల పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి మహిళా విభాగం నాయకురాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి శాంతియుత నిరసన ర్యాలీని చేపట్టారు. ఇటీవల గిరిజన విద్యార్థిని తన్మయి పై జరిగిన అత్యాచారం హత్యను వైఎస్ఆర్సిపి మహిళా విభాగం నాయకురాలు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ అరాచకాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ నంద్యాల పట్టణంలోని రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పెద్ద ఎత్తున మహిళ నేతలు కార్యకర్తలు తరలివచ్చి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్సిపి మహిళా విభాగం నాయకురాలు తమ యొక్క ఆవేదనను, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. ఈ శాంతియుత నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు కదం తొక్కారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి మహిళలు మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సరకాలంలో మహిళలు చిన్నారులపై అత్యాచారాలు అఘాయిత్యాలు దాడులు అనేక అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని వీటన్నిటిని కూటమి ప్రభుత్వం అరికట్టలేక వైఫల్యం చెందారని విమర్శించారు. ఇటీవల తన్మయి అనే విద్యార్థిని అత్యాచారం చేసి హత్యగావించిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపిందన్నారు. రోజురోజుకు ఈ కూటమి ప్రభుత్వంలో మహిళలకు చిన్నారులకు రక్షణ కరువైందని పేర్కొన్నారు. ఓటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హోం శాఖ మంత్రి అనిత రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని భారత రాజ్యాంగాన్ని విస్మరిస్తున్నారని అన్నారు అలాగే సత్యసాయి జిల్లాలో చిన్నారిపై అనేకమంది అత్యాచారం చేసి దారుణానికి వడిగట్టారని ఆ చిన్నారి గర్భం దాల్చిందని ఇటువంటి చర్యలకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలకు పాల్పడకుండా మిన్న కుండి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల ముందు నిర్వహించిన అనేక బహిరంగ సభలలో ఈ కూటమి నేతలు మహిళల పట్ల బాధ్యతతో భద్రత కల్పిస్తామని మోసపు వాగ్దానాలను చెప్పి నేడు మహిళలను చిన్నారులను పట్టించుకున్న పాపాన పోలేదని రాష్ట్రంలో రక్షణ కరువైందని విమర్శించారు. నంద్యాల జిల్లాలో వచ్చు మరి గ్రామంలో చిన్నారిపై జరిగిన ఘటన పై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని, ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికి వదిలేసి కక్షపూరితంగా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని అన్నారు ఇదేవిధంగా కూటమి ప్రభుత్వం తమ నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాతమ్మ, నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీసా, మాజీ ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళ రెడ్డి, మాజీ దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, బండి ఆత్మకూరు మండలం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షురాలు బేరి శోభారాణి, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ పున్న రాజేశ్వరి, శేకిరెడ్డి అనురాధ రెడ్డి, రాజ్యలక్ష్మి, టీవీ సావిత్రమ్మ, ఎస్పీ శిరీష, అనూష, సుబ్బలక్ష్మి, కోఆప్షన్ సభ్యురాలు శోభారాణి,జేరినా, సబీనా ,మరియు వైఎస్ఆర్సిపి మహిళలు నాయకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి సాధనకై యువత ఉద్యమిద్దాం.

## -నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వకపోతే ప్రత్యక్ష ఉద్యమాలే శరణ్యం.

## -కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 10:**
నిరుద్యోగ భృతి ఇవ్వాలని నంద్యాల సిపిఐ సిపిఐ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నెలకు 3000 చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతకి ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి అధికారం చేజిక్కించుకున్నారు. అయితే తీరా అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా నిరుద్యోగ ఊసే ఎత్తని పరిస్థితి ఉంది అయితే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను ను నట్టేట ముంచే విధంగా తయారవుతున్నది.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 2025 ఫిబ్రవరి నెలలో




గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా నిర్వహించిన"స్కిల్ సెన్సెక్స్ సర్వే"26 జిల్లాలో 2.67 కోట్ల మంది దగ్గర వివరాలు సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య ,,కోటిన్నర,, పైనే ఉందని, రాష్ట్రంలో 18 నుండి 50 సంవత్సరాలు మధ్య వయసు వారిలో ఏ ఉపాధి లేనివారు ఒక కోటి 56 లక్షలు మంది ఉన్నారని ప్రభుత్వ గణంకాలు తెలియజేస్తున్నాయి.వీరులో 52.69 లక్షల మంది ఏదో ఒక పని చేస్తున్నట్లు తెలపగా 52.76 లక్షల మంది ఏ పనైనా చేయడానికి ఉన్నట్లుగా తెలపడం గమనార్హం నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగించేలా శిక్షణ ఇచ్చి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రకటనలే తప్ప సంవత్సర కాలంలో నిరుద్యోగ యువతకు ఒరిగేది ఏమీ లేదు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వ శాఖలో సుమారు 3.20 లక్షలు ఖాళీగా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నా కాళీ పోస్టుల పై శ్వేత పత్రం విధులు చేసే పరిస్థితులు రాష్ట్ర ప్రభుత్వం లేదు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారో తెలియక నిరుద్యోగులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు తక్షణమే ప్రభుత్వం నిరుద్యోగ పోస్టులను భర్తీ చేసి దాన్ని కృషి చేయాలని లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వేలాది మంది నిరుద్యోగులు కలుపుకొని ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి విష్ణు, అంజి ,రవి ,హరి తదితరులు పాల్గొనడం జరిగింది.

# పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టిన. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.

**- క్రమశిక్షణ ఎంతో ముఖ్యం %% ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి.**
**-101 మందికి కౌన్సిలింగ్ ప్రక్రియ.**
**03 మంది ఏఎస్సైలకు, 07 మంది హెడ్ కానిస్టేబుళ్లకు 91 మంది కానిస్టేబుళ్ళకు బదిలీలు చేసిన జిల్లా ఎస్పీ**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూన్ 10: బదిలీల ప్రక్రియలో భాగంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పోలీసుసిబ్బందికి పారదర్శకంగా బదిలీలు చేపట్టామని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బదిలీల ప్రక్రియ కార్యక్రమం నిర్వహించారు. క్రమశిక్షణ ఎంతో ముఖ్యం, ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలీసుస్టేషన్ల ఖాళీలను చూపించి ఖాళీలకు అనుగుణంగా వారు కోరుకున్న స్థానాలకు సిబ్బందిని బదిలీలు చేశారు.పారదర్శకత, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే ఈరోజు స్థాన చలనం చేశారు.మొత్తం 101మందిలో ముగ్గురు ఏఎస్సైలకు, 07 మంది హెడ్ కానిస్టేబుళ్లకు,91 మంది కాని స్టేబుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీసు స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సెలింగ్ కు పిలిచారు. ముందుగా... ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియార్టీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేశారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూయించారు. ఖాళీలకు అనుగుణంగా పోలీసుస్టేషన్లను ఎంపిక చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. పట్టణాలలో పని చేస్తున్న వారిని రూరల్ పోలీసు స్టేషన్లకు... రూరల్ ఏరియాలలో పని చేస్తున్న వారిని పట్టణ ప్రాంతాల పోలీసు స్టేషన్లకు బదిలీ చేశారు.స్పౌస్ ( భార్య, భర్తలు ఉద్యోగస్తులు ) , అనారోగ్యం తో ఉన్న పోలీసుసిబ్బందికి మినహాయింపు ఇచ్చి కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు , డిపిఓ సూపరింటెండెంట్ ఖాదర్ , స్పెషల్ బ్రాంచ్ సిఐ 1 మోహన్ రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ సీఐ 2 సూర్య మౌళి,డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# భక్తి ఉత్తమ సంస్కారములను కలిగిస్తుంది.

## డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే.

## చల్ల కూలూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



**ఆంధ్ర ప్రగతి ఎమ్మిగనూరు జూన్ 10:**భక్తి ఉత్తమ సంస్కారములను కలిగిస్తుందని, సంస్కారవంతమైన సమాజం సుఖశాంతులతో జీవిస్తుందని, అందుకు ప్రతి ఒక్కరు బాల్యంనుండే భక్తి భావనలను అలవరచాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం, చల్ల కూల్లూరు గ్రామంలోని శివాలయం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమానికి ప్రారంబోపన్యాసం చేశారు. తదనంతరం సి. తులశమ్మ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలి నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూలింటి శాంతమ్మ, యం.మాధవ స్వామి, భజన మండలి అధ్యక్షులు నల్లన్న, హార్మోనిస్టు నారాయణదాసు, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, బి.నర్సప్ప, పెద్దయ్య స్వామి, అర్చకులు రామాంజనేయులు, రాముడు, జయ రాముడు, దామోదర్ నాయుడు, మహేశ్, వీరేశ్, కొండన్నతో పాటు భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో భిన్న వాతావరణ పరిస్థితులు...

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్డీఎంఏ సూచన



రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు వాతావరణంలో భిన్న పరిస్థితులు నెలకొంటాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఒకవైపు కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, మరోవైపు కొన్ని ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలున్నాయని ఆయన వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ద్రోణి ప్రభావం కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయంలో గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు, అలాగే పెద్ద హోర్డింగ్ల వద్ద నిలబడరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని డైరెక్టర్ తెలిపారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడవచ్చని ఆయన పేర్కొన్నారు.మరోవైపు, బుధవారం (జూన్ 11) విజయనగరం, పార్వతీపురంమన్యం, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నెల్లూరు జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 40 నుంచి 41 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వివరించారు. ఈ జిల్లాల ప్రజలు ఎండ తీవ్రత పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఇలా రాష్ట్రంలో ఒకే సమయంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉండనున్నందున, ప్రజలు వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ విజ్ఞప్తి చేసింది. ముఖ్యంగా రైతులు, వృద్ధులు, చిన్నారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# సజ్జలకు నోటీసులు పంపిస్తాం...

## విచారణకు రావాల్సిందే: రాయపాటి శైలజ

వైసీపీ సీనియర్ నేత, ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. సజ్జల రామకృష్ణారెడ్డికి త్వరలోనే నోటీసులు పంపిస్తామని ఏపీ మహిళా కమిషన్ ఛైర్పర్సన్ రాయపాటి శైలజ మంగళవారం స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని ఆ నోటీసుల్లో ఆదేశించనున్నట్టు తెలిపారు.మంగళగిరిలోని మహిళా కమిషన్ కార్యాలయంలో ఛైర్పర్సన్ రాయపాటి శైలజను కలిసిన రాజధాని ప్రాంత మహిళలు, సజ్జల వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఫిర్యాదు అందజేశారు. వైసీపీ నాయకులకు అమరావతి మహిళలంటే చులకన భావం ఏర్పడిందని వారు వాపోయారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అక్రమ కేసులు బనాయించి తమను తీవ్రంగా వేధించారని, ఇప్పుడు ఎన్నికల్లో ఓటమి అనంతరం ఆ పార్టీ నాయకులు తమను మానసికంగా మరింత క్షోభకు గురిచేస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక



# శ్రీకాకుళంలో ఘోర రోడ్డు ప్రమాదం

## వాహనం ఢీకొని ముగ్గురు మృతి

**శ్రీకాకుళం,జూన్ 10 ఆంధ్ర ప్రభ** జాతీయరహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎత్తురాళ్లపాడు వద్ద కోటబొమ్మాళి–శ్రీకాకుళం మార్గంలో జాతీయరహదారిపై దూసుకొచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఒడిశాకు చెందిన కొందరు సింహాచలం వెళ్తుండగా.. కాలకృత్యాల కోసం ఎత్తురాళ్లపాడు వద్ద హైవేపై కారు నుంచి దిగిన ముగ్గురిని వాహనం ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని.. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని వెంటనే చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. ఈఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# అధికారిక కార్యక్రమంగా కూటమి ఏడాది పాలన

## సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో వేడుకలు

## 12న వేడుకలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**అమరావతి, జూన్ 10 ఆంధ్ర ప్రభ** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలన–స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 12న గురువారం సాయంత్రం ఈ వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, అఖిలభారత సర్వీసు అధికారులతో కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు– చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి.. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. దీనిపై కీలక ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ సర్కార్.. రాష్ట్ర స్థాయి వేడుకగా కూటమి ఏడాది పాలన నిర్వహించాలని నిర్ణయించారు.. జూన్ 12వ తేదీన సాయంత్రం ఈ వేడుకలు నిర్వహించనున్నారు.. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వహించాలని స్పష్టం చేసింది.. దీనికి సంబంధించిన తగిన ఏర్పాట్లు– చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది కూటమి సర్కార్.. 'సుపరిపాలన.. స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహించనున్నారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ–సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు.. ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారని ఉత్తర్వుల్లో పేర్కొంది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి జూన్ 12 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీనిని ప్రభుత్వం ఒక వేడుకలా ఈ కార్యక్రమం నిర్వహించనుంది.. ఈ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ– సీఎం, మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.. ఎంపీలు.. కేంద్ర మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేకంగా ఈ సమావేశంలో వివరించనున్నారు.

# కొమ్మినేనికి బిగ్ షాక్

## 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు

**గుంటూరు,జూన్ 10 ఆంధ్ర ప్రభ** అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి ఛానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాస్‌కు బిగ్ షాక్ తగిలింది. కొమ్మినేనికి రిమాండ్ విధిస్తూ మంగళగిరి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం ఉదయం కొమ్మినేనిని పోలీసులు మంగళగిరి కోర్టులో హాజరుపర్చగా.. వాదనలు జరిగాయి. అనంతరం ఆయనకు కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. దీంతో కొమ్మినేని శ్రీనివాస్‌ను గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో కొమ్మినేని శ్రీనివాస్ రావును ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో శ్రీనివాస్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు ముగిసిన తరువాత భారీ బందోబస్తు నడుమ కొమ్మినేని మంగళగిరి కోర్టుకు తరలించారు. ఏపీ రాజధానిపై, రాజధాని మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ సాక్షి ఛానల్‌లో జరిగిన డిబేట్‌పై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు నిరసనలు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో రాజధాని ప్రాంతం మహిళగా ఉన్న తెలుగుదేశం పార్టీ దళిత నాయకురాలు కొమ్మంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా కృష్ణం రాజు, ఏ2గా కొమ్మినేని శ్రీనివాస్ రావు, ఏ3గా సాక్షా యాజమాన్యాన్ని చేర్చారు. కేసు నమోదు చేసిన తుళ్లూరు పోలీసులు సోమవారం హైదరాబాద్‌లో ఏ2 కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని సాయంత్రానికి గుంటూరుకు తీసుకొచ్చారు. గత రాత్రి మొత్తం నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో విచారణ జరిపిన పోలీసులు మంగళవారం ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో వైద్య పరీక్షల అనంతరం మంగళగిరి కోర్టులో కొమ్మినేనిని హాజరుపర్చారు. ఫిర్యాదుదారు శిరీష కూడా తన న్యాయవాదులతో వచ్చి జడ్జి ఎదుట స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రాంతాల మధ్య, వర్గాల మధ్య ఘర్షణలు సృష్టించే విధంగా వ్యాఖ్యలు చేశారనే అంశంతో పాటు– ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అయితే కులపరంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు కాబట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు వర్తించదని వైసీపీ తరపు న్యాయవాదులు వాదించినట్లు– తెలుస్తోంది. అనంతరం జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. మరోవైపు జర్నలిస్టు కృష్ణంరాజు కోసం కూడా పోలీసులు గాలిస్తున్నారు.

### అమరావతి మహిళలపై కు వ్యాఖ్యలు

# సుమోటగా తీసుకున్న జాతీయ మహిళా కమిషన్

## మూడ్రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని డిజిపికి ఆదేశం

**న్యూఢిల్లీ,జూన్ 10 ఆంధ్ర ప్రభ**

అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర డీజీపీకి కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ లేఖ రాశారు. కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఎన్‌సీడబ్ల్యూ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని డీజీపీని ఆదేశించింది. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు కీలకపాత్ర పోషించారని మహిళా కమిషన్ పేర్కొంది. కృష్ణంరాజు వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా సుమోటోగా తీసుకుని మహిళా కమిషన్ విచారణకు ఆదేశించింది. అలాగే అసభ్య వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అమరావతిని 'వేశ్యల రాజధాని'గా సంబోధించడం అనేది రాజధాని ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించిన మహిళా రైతులను తీవ్రంగా అవమానించడమేనని జాతీయ మహిళా కమిషన్ పేర్కొంది. ఈ అసహ్యకరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలను తీవ్రంగా జాతీయ మహిళా కమిషన్ ఖండిస్తోందని ఛైర్‌పర్సన్ విజయా రహట్కర్ అన్నారు. కాగా మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ప్రధాన నిందితుడైన కృష్ణంరాజు మూడు రోజుల కిందటే విజయవాడలోని తన ఇంటికి తాళం వేసి కుటుంబంతోపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. అతని కోసం మూడు ప్రత్యేక పోలీస్ బృందాలు వివిధ ప్రాంతాల్లో గాలిస్తున్నాయి. వేరే రాష్ట్రానికి వెళ్లి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. సాధ్యమైనంత త్వరలోనే కృష్ణంరాజును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు చెబుతున్నారు. మరోవైపు జగన్ మీడియా తీరుపై ఏపీ వ్యాప్తంగా మహిళల నిరసనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి.

# ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడాలి

## అనంత జిల్లాలో ఘటనలపై సిఎం చంద్రబాబు సీరియస్

## పోలీస్ అధికారులతో సమీక్ష..కఠిన చర్యలకు ఆదేశం



**అమరావతి,జూన్ 10 ఆంధ్ర ప్రభ**

ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితిని రాష్ట్రంలో తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం అమరావతిలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు–చేసుకున్న ఘటనలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఒక యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసును వేగంగా విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పక్కా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానన్నారు. గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం చేశారు. ఇక ఈ రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా డీజీపీ, ఉన్నతాధికారులు వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి చదువుతోన్న దళిత బాలికపై గత రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. ఈ ఘటనలో యువకుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో ఆరుగురు నిందితులను మంగళవారం అచ్చంపల్లి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిని సైతం అరెస్ట్ చేస్తామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. బాధితురాలని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. అలాగే బాధితురాలికి పూర్తి భద్రత కల్పించామని స్పష్టం చేశారు.

## జిల్లా దేశీయోత్పత్తిని వచ్చే ఏడాదికి 50.711 కోట్లకు

# పెంచేలా బ్యాంకర్లు సహకరించండి.

**-జిల్లాలో పశు సంపదను అభివృద్ధి చేసేలా ఋణాలు మంజూరు చేయండి.**

**-ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వాలి.-కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు అందించండి.**

**-పిఎం సూర్య ఘర్ పథకం పై పెద్దఎత్తున అవగాహన కల్పించండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**







**ఆంధ్ర ప్రభ నంద్యాల, జూన్, 10:**జిల్లా దేశీయోత్పత్తి 2024–25 కు రూ.43,630 కోట్ల మేరకు సాధించడం జరిగిందని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025–26 కు రూ.50,711 కోట్ల మేరకు పెంచేలా బ్యాంకర్లు సహాయ సహకారాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పై జిల్లా కమ్యూలేటివ్ కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, ఎల్డిఎం రవీంద్ర కుమార్, పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఏపిఎస్పీడిసిఎల్ ఎస్ఈ సుధాకర్, జిల్లా నైపుణ్య శిక్షణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, ఆర్బీఐ ప్రతినిధి రామకృష్ణ, లీడ్ బ్యాంకు రీజినల్ అధికారి పి.నరసింహా రావు, నాబార్డు డిడిఎం అన్ని బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి స్థూల దేశీయోత్పత్తిని పెంచడానికి రానున్న ఐదు సంవత్సరాల్లో చేయాల్సిన ప్రణాళికలు రూపొందించడంతో పాటు 2047 నాటికి ప్రతి సంవత్సరం 15 శాతం పెంచడం ద్వారా స్వర్ణాంధ్ర సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా దేశీయోత్పత్తిని 2024–25 కు రూ.43,630 కోట్ల మేరకు సాధించడం జరిగిందని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024–25 కు రూ.50,711 కోట్ల మేరకు పెంచేలా బ్యాంకర్లు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. అదే విధంగా జిల్లాలో ఎక్కువ శాతం తలసరి ఆదాయం ఉన్న మహానంది మండలం ఉందని అన్ని మండలాలు కూడా తలసరి ఆదాయం పెంచేలా కూడా తోడ్పాటును ఇవ్వాలన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో పశు సంపదను పెద్ద ఎత్తున పెంచడానికి ఒక పశువు ఉన్న వారికి రెండవది, రెండు ఉన్న వారికి మూడవది, మూడు పశువులు ఉన్న వారికి నాలుగు కొనుగోలు చేసేలా బ్యాంకర్లు చేయూత ఇవ్వడం ద్వారా జిల్లాలో పశుసంపద పెరిగే అవకాశం ఉంటుందన్నారు.జిల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పెద్ద ఎత్తున ఋణాలు మంజూరు చేయడం ద్వారా జిల్లా పారిశ్రామికపరంగా పురోగతి సాధించే అవకాశం ఉంటుందన్నారు. కౌలు రైతులకు పెద్దఎత్తున సిసిఆర్సి కార్డులు మంజూరు చేయడం ద్వారా వారికి ఋణ సదుపాయం ఇవ్వడంతో పాటు ఆర్థిక సహాయం అందజేసి అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎం సూర్య ఘర్, పిఎం విశ్వకర్మ పథకాలకు బ్యాంకర్లు తప్పనిసరిగా చేయూతను అందజేయాలన్నారు. పిఎం సూర్య ఘర్ ఏర్పాటు చేసుకోవడానికి గాను బ్యాంకర్లు కూడా ఋణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో ఇప్పటి వరకు 485 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో వంద శాతం పిఎం సూర్య ఘర్ సోలార్ ఫలకాలు ఏర్పాటు చేయడానికి పాండురంగాపురం గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందుకు సదురు మండలానికి కేంద్ర ప్రభుత్వం నుండి కూడా కోటి రూపాయలు తోడ్పాటు అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పిఎం విశ్వకర్మకు సంబంధించి సంబంధిత విభాగాల్లో అర్హత ఉన్న వారికి ఋణాలు మంజూరు చేయాలన్నారు.మహానంది మండలంలో సుగంధ అరటి పండ్లు ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారని, అదే విధంగా ఇతర దేశాలకు ఎగుమతి చేసేలా నాబార్డుకు సాకారం అందజేయాలన్నారు. నల్లమల నన్నారి వేర్ల ద్వారా షర్బత్ ను చెంచు వారు శిక్షణ తీసుకొని ఉపాధి పొందుతున్నారని వారికి అవసరమైన చేయూతను ఇవ్వాలన్నారు.అనంతరం 2025–26కు సంబంధించిన వార్షిక క్రెడిట్ ప్లాన్ ను బ్యాంకర్లతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం

## ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

**అనంతపురం, జూన్ 10 ఆంధ్ర ప్రభ**


స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ రైతులు పేదలు యువకులు, మహిళలను అందరిని భాగస్వాములు చేస్తూ ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ఆర్థిక ప్రగతి సాధించడంలో తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ 11 సంవత్సరాల పాలన భారతదేశ చరిత్ర పుటల్లో సువర్ణక్షరాలతో లిఖించబడుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఒక సువర్ణ యుగంగా అభియోగించబడుతుందన్నారు. అభివృద్ధికి సంక్షేమానికి అంతటి అభివృద్ధి దేశంలో సాగింది నరేంద్ర మోడీ కొత్త కొత్త ఆవిష్కరణలు ఐడియాలు ఈ దేశాన్ని అన్ని రంగాల్లో తీసుకురావడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ దేశంలో ఎక్కడ చూసినా భారతదేశ నిరంతరం అభివృద్ధి చెందుతున్న దేశంగా పరిగణించబడుతోంది కానీ అభివృద్ధి చెందుతున్న దేశంగా చేయాలని గత ప్రభుత్వాలు చేయలేదన్నారు. ఒక దివాలా తీసిన ఆర్థిక వ్యవస్థని ఒక విప్లమాత్మకంగా ఈ దేశ రూపురేఖలను మార్చి సమాజంలోని అన్ని వర్గాలకి అభివృద్ధి సంక్షేమ



ఫలాలు అందేలా ప్రధాన మంత్రి చేయడం జరిగిందన్నారు ఈ 11 సంవత్సరాల లో స్పందించు బాధ్యతగా వ్యవహరించు జవాబుదారితనంతో ఉండు పనితీరు మెరుగుపరుచుకో మార్పు తీసుకురా అనే దిశగా ఇవాళ పరిపాలన సాగిందన్నారు. 2014 ముందు అవినీతి స్కాములు వందల్లో ఉన్నాయని వాటిని గూగుల్ లో చూడాలన్నారు. 12 లక్షల కోట్లు యూపీఏ అవినీతి జరిగిందన్నారు 11 సంవత్సరాలుగా అవినీతి అనేది లేకుండా ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అవినీతి జరుగుతుంటే టెక్నాలజీ మాధ్యమంగా డైరెక్ట్ బెనిఫిట్ ని నేరుగా వారి అకౌంట్లోకి తీసుకొచ్చే ప్రక్రియ చేపట్టడం వల్ల 44 లక్షల కోట్ల ఇవాళ డిపిటీ ద్వారా అవినీతిని అరికట్టగలిగామన్నారు. దళారుల జేబుల్లోకి వెళ్లకుండా లబ్ధిదారులకు చేరేలాగా ఉన్నాయన్నారు. ఆరోగ్యం మీద ఖర్చు పెట్టే దయనీయ పరిస్థితుల్లో ప్రజలు ఉండే వాళ్ళు వాటిని దృష్టిలో పెట్టుకుని ఆయుష్మాన్ భారత్ లాంటి ఒక కార్యక్రమాన్ని తీసుకొచ్చి 55 కోట్లు ప్రజలకి ఉచితంగా ఐదు లక్షల దాకా వైద్యం అందిస్తామన్నారు. తద్వారా లక్షా నలభై వేల కోట్లు ఇవాళ ప్రజలకి అవుట్ ఆఫ్ ప్యాకెట్ ఎక్స్పెండేచర్ తగ్గించి ప్రభుత్వమే ఖర్చు భరించే దిశగా నిర్ణయాలు తీసుకున్నామరు. మేక్ ఇన్ ఇండియా మీద ఒక ప్రత్యేక దృష్టి పెట్టి ఇవాళ ప్రపంచం నుంచి దిగుమతి చేసుకొనే దిశగా ఉంటే ఇవాళ ఎగుమతులు చేసే దిశగా కూడా మనం ప్రయత్నం చేస్తున్నాం. దాని ద్వారా దాదాపు 680 బిలియన్ డాలర్ల ఎగుమతులు ఏటా చేస్తున్నామంటే ఏ రకంగా మనం అభివృద్ధిని సాధించాము. ఆహార ధాన్యపు ఉత్పత్తుల ఎగుమతులు కూడా దాదాపు 50 బిలియన్ డాలర్ల నుంచి 77 బిలియన్ డాలర్ల వరకు చేరింది. 11 శాతం ద్రవయోల్బణం నుంచి 4.4 శాతం అభివృద్ధి రేటులో దేశ ఆర్థిక వ్యవస్థను పగ్గాలు చేపట్టిన నరేంద్ర మోడీ కొద్ది కాలంలో పరిస్థితుల్లోనూ మార్పు తీసుకొచ్చారన్నారు.

# ముందస్తు బెయిల్ ఇవ్వండి

## హైకోర్టును ఆశ్రయించిన కృష్ణంరాజు



అమరావతి, జూన్ 10"అమరావతి దేవతల రాజధాని కాదు. వేశ్యల రాజధాని." అంటూ సాక్షి చానల్ చర్చలో జర్నలిస్టు వీవీఆర్ కృష్ణంరాజు తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై మండిపడ్డ మహిళలు గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కృష్ణంరాజు హైకోర్టును ఆశ్రయించారు. "ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని మాత్రమే డిబేట్‌లో ప్రస్తావించాను. నన్ను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేశారు. అరెస్ట్ చేసి, చిత్రహింసలకు గురిచేస్తారనే ఆందోళన ఉంది. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు నాకు వర్తించవు. దర్యాప్తునకు సహకరిచేందుకు సిద్ధంగా ఉన్నా. ముందస్తు బెయిల్ మంజూరు చేయండి." అని పిటిషన్‌లో కోరారు

# ఆస్పత్రిలో చేరిన పీఎస్ఆర్



విజయవాడ, జూన్ 10
ఏపీపీఎస్సీ గ్రూప్-1 కేసులో విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు ఆస్పత్రిలో చేరారు. రాత్రి ఆయాసం రావడం, మంగళవారం ఉదయం గుండెపోటు వచ్చిందని చెప్పడంతో జైలు అధికారులు ఆయనను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లోని కార్డియాలజీ వార్డులో చేర్పించారు. నలుగురు వైద్యుల బృందం ఆయనను పరీక్షిస్తోంది. ఈసీజీ, ఎకో 2డీ, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. 24 గంటల పాటు పరిశీలనలో ఉంచాలని జైలు సిబ్బందికి వైద్యులు సూచించారు. ఇదిలాఉండగా, అనారోగ్య కారణాల రీత్యా తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పీఎసఆర్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణను న్యాయాధికారి దేవిక బుధవారానికి వాయిదా వేశారు.

# హలో జగన్ గారూ...

## మీ కపట బుద్ధి చూస్తే నవ్వొస్తోంది: నారా లోకేశ్



సాక్షి చానల్లో ఓ డిబేట్లో అమరావతి మహిళలను కించపరిచేలా తీవ్ర వ్యాఖ్యలు చేయడం ఏపీలో రాజకీయ దుమారం రేపుతోంది. టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి నారా లోకేశ్ వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశించి విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ తీరును ఎండగట్టారు. గత ఐదేళ్ల పాలనపై ఘాటైన ఆరోపణలు చేశారు. "జగన్ గారూ! మీ కపట బుద్ధి చూస్తే నవ్వొస్తోంది" అంటూ ధ్వజమెత్తారు.
తన జీవితాన్ని, జగన్ జీవితాన్ని పోల్చారు. "నాకు కాలేజీ జీవితం ఉంది, మీకు జైలు జీవితం ఉంది. నాకు క్లాస్‌మేట్స్ ఉన్నారు, మీకు జైల్‌మేట్స్ ఉన్నారు. అర్థం అయ్యిందా రాజా?" అని లోకేశ్ ప్రశ్నించారు. మహిళలను గౌరవించడం తనకు నేర్పించారని, కానీ జగన్ మాత్రం కన్నతల్లిని, సొంత చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కోర్టుకు లాగారని ఆరోపించారు. అంతేకాకుండా, వారిపై రోజూ మీడియా, సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేయిస్తున్నారని లోకేశ్ విమర్శించారు.జగన్ ఐదేళ్ల ముఖ్యమంత్రి పాలన ఒక చీకటి అధ్యాయమని లోకేశ్ అభివర్ణించారు. ఈ కాలంలో కక్ష సాధింపు రాజకీయాలు, దళితులు మరియు మహిళలపై అఘాయిత్యాలు, మీడియా ద్వారా అబద్ధాల ప్రచారం జరిగాయని ఆరోపించారు. తమ ప్రభుత్వాన్ని విమర్శించిన వారిపై అక్రమ కేసులు బనాయించి, జైళ్లలో పెట్టించారని, ఆంధ్రప్రదేశ్‌ను పోలీస్ రాజ్యంగా మార్చారని దుయ్యబట్టారు. "మీ హయాంలో జరిగిన నేరాలకు మమ్మల్ని నిందించే ప్రయత్నం కూడా చేయొద్దు. కప్పిపుచ్చే రోజులు పోయాయి" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

**ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు**
**గ్రామసభల అనుమతితోనే అటవీ అధికారుల చర్యలు ఉండాలి**
**ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క**



హైదరాబాద్ **జూన్ 10 ఆంధ్ర ప్రగతి** ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కెలాగా జిఓ నెం.3ను పునరుద్ధరించాలన్న పక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు- ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మీ, అనిల్ జాదవ్, ఆదినారాయణ, -ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, -ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మీ, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రూ. 1,000 కోట్లతో రాజీవ్ యువ వికాశం, రూ. 12,600 కోట్లతో ఇందిర సౌరజల గిరి వికాసం, రూ.17,168 కోట్లతో ఎస్టి ఎస్‌డిఎఫ్ నిధులతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, వసతి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ఏజెన్సీ పాంత్రాల్లో అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఎల్ఎలు మంత్రి దృష్టికి తెచ్చారు. గ్రామ సభల అనుమతులు లేకుండా, పెసా చట్టాలను ఉల్లంఘిస్తు అటవీ అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ తెచ్చిన జిఓ నెం.49ను ఉపసంహరించుకోవాలని ఎంఎల్ఎలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభ అనుమతి లేకుండానే గ్రామంలో ప్రవేశించి ఫారెస్ట్ ఏరియా పేరుతొ భూములను స్వాదీనం చేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు. గ్రామసభ అనుమతి లేకుండా గిరిజన గ్రామల్లో, పొలాల్లో అటవీశాఖ అధికారులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది. రాజీవ్ యువ వికాసం, ఇందిర సిరి జల వికాసం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పై ప్రదానం గా చర్చ జరిగింది. డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఐటిడిఎల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సాధించుకున్నామన్నారు. ఎస్టిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరా సౌర జల గిరి వికాసం ద్వారా గిరిజన రైతుల భూముల్లో సిరులు పండించబోతున్నామన్నారు. గిరిజన సంక్షేమ శాఖను ముఖ్యమంత్రి బలోపేతం చేసే దిశలో అడుగులు వేస్తున్నారన్నారని, రూ. 17,168 కోట్లు- కేటాయించారని తెలిపారు. పెసా నిబంధనలకు విరుద్దంగా అటవీ శాఖ తెచ్చిన జిఓ 49 ని ఉపసంహరించుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్ఎలు కోరుతున్నారన్నారు. వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంట్టామని మంత్రి సీతక్క హామినిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని సిఎం, డిప్యూటీ- సిఎం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయిస్తామని తెలిపారు. మన సంస్కృతితోనే మన అస్థిత్వం కపాడబడుతుందని, అందుకే మన సంస్కృతిని, కళలను కపాడుకునేలా చర్యలు తీసుకుంమని చెప్పారు. గిరిజన విద్యా సంస్థల్లో జాతి గొప్పతనాన్ని చాటేలా మన అటలు, పాటల ద్వారా మన సంస్కృతిని చాటి చెప్పేల చర్యలు తీసుకుందాంమన్నారు. జననం నుంచి మరణం వరకు ఆదివాసుల జీవితాలను అక్షర బద్ధం చేసి భవిష్యత్తు తరాలకు అందిద్దామన్నారు. భద్రాచలం లో ఏర్పాటు- చేసిన -ట్రైబల్ మ్యూజియం తరహాలోనే ఇతర ఐటిడిఎల్లో మ్యూజియంలను, లైబ్రరీలను ఏర్పాటు- చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేక జాబ్ మేళాలను ఏర్పాటు- చేసి యువతకు ఉపాధి మార్గాలు కల్పిస్తామన్నారు. త్వరలో మహబూబాబాద్, ఆసిఫాబాద్లలో జాబ్ మేళాలు ఏర్పాచు చేస్తామని, గిరిజన సంక్షేమ శాఖలో అంతర్ భాగంగా ఉన్న సంస్కృతిక విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. గతంలో ఐటిడిఎ పరిధిలో ఉన్న 26 శాఖలను తిరిగి ఐటిడిఎ గోడుగు కిందికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. అంబేద్కర్ ఓవర్సిస్ స్కాలర్ షిప్‌లో గిరిజన విద్య సంస్థల్లో చదువుకున్న విద్యార్థులకు 40 నుంచి 50 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. గిరిజన ఎంఎల్ఎల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయాలను అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని సీతక్క హామినిచ్చారు. అంతకు ముందు మంత్రి సీతక్క సంక్షేమ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ కెఫటేరియాను ప్రారంభించి, -ట్రైబల్ దేవాలయాలను దర్శించు కున్నారు. గిరిజనులు, అటవీ ప్రాంత వాసులకే పరిమితమైన చిరు, తృణ ధాన్యాలు, కల్తీకి తావులేని సహజ సిద్ధమైన ఆటవీ ఉత్పత్తులతో తయారుచేసిన చిరుతిళ్లు, వంటకా లను రాష్ట్ర ప్రజలందరికి రుచి చూపేందుకు కెఫ్ ఏర్పాటు- చేసిందన్నారు. అటవీ ఉత్పత్తు లతో తయారుచేసిన చిరుతిళ్లు, ఇతర వంటకాలను ప్రజలందరికీ పరిచయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ వద్ద గల తెలుగు సంక్షేమ భవన్‌లో గిరిజన మ్యూజియం ముందు గిరిజన ఆహారశాల పేరుతో స్టాల్ ఏర్పాటు- చేశారు. 20 రకాల -ట్రైబల్ వంటకాలు ను అందుబాటు- లో ఉంచారు. మంత్రి సీతక్క గిరిజన వంటలను రుచి చూశారు. గిరిజన ఆడిటోరియంలో ప్రదర్శించిన ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీం పోరాటం, అమరత్వం ఇతివృతంగా రూపొందించిన కొమరం భీమ్ డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శనను గిరిజన ఆదివాసి ఎంఎల్ఎ లతో కలిసి సీతక్క వీక్షించారు.

# జోర్దార్‌గా బోనాలు

**ఇప్పటికేరూ.20కోట్లు కేటాయించిన రాష్ట్రప్రభుత్వం**

**అధికారులకు మంత్రులు పొన్నం, కొండా సురేఖ దిశానిర్దేశం**




హైదరాబాద్ **జూన్ 10 ఆంధ్ర ప్రగతి**
28 ఆలయాల్లో ఆషాఢ బోనాలను ఘనంగా నిర్వహించాలని, ఎక్కడా భక్తులకు ఇబ్బందులు రావొద్దని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు అధికారులను ఆదేశించారు. బడ్జెట్‌కు లోటు లేదని, ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ.20 కోట్లు ఇచ్చామని, బోనాల జాతర ఘనంగా జరపాలని వారు సూచించారు. నిధులు కావాలంటే సిఎం దృష్టికి తీసుకెళ్దామని ప్రభుత్వం సానుకూలంగా ఉందని వారు పేర్కొన్నారు.బోనాలను విజయ వంతంగా నిర్వహించేలా అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేస్తున్నారు. ఎప్పుడు ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న దానిపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసి ముందుకు వెళ్లాలని వారు పేర్కొన్నారు. ఆషాఢ బోనాల జాతర సందర్భంగా మంత్రులు పలు శాఖల అధికారులతో ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డిజిపి జితేందర్, ఎండోమెంట్ డైరెక్టర్ వెంకట్రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.
ఇబ్బందులు ఎక్కడా రావొద్దని, గత సంవత్సరం మంత్రి పొన్నం ప్రభాకర్‌కే ఇబ్బంది వచ్చిందని ఈసారి అలాంటిది సంఘటనలు పునరావృత్తం కావొద్దని అధికారులకు మంత్రి కొండా సురేఖ సూచించారు. ఆషాఢ బోనాల సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని ఆమె తెలిపారు. జూన్ 26వ తేదీన తొలి బోనం గోల్కొండలో ప్రారంభం అవుతుండగా అనంతరం బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గోల్కొండ కోటలో బోనాలు సమర్పించుకోవడంతో తెలంగాణ బోనాలు మొదలవుతాయని మంత్రి పేర్కొన్నారు.ఆషాఢ మాసం మొదటి గురువారం బోనాలు ప్రారంభమవుతుండగా చివరి ఆదివారం వరకు ప్రతి రోజూ విశేష పూజలు జరుగుతాయని మంత్రి తెలిపారు. గోల్కొండ బోనాలు ముగిసిన తర్వాతి వారం సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని ఆ వారం సికింద్రాబాద్ అంతటా బోనాలు జరుపుకుంటారని, ఆ తర్వాతి నుంచి లాల్‌దర్వజా, ధూల్‌పేట, బల్కంపేట, పాతబస్తీ, కొత్త బస్తీ అమ్మవారి ఆలయాల్లో బోనాల జరుగుతాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# తగ్గిన జననాల రేటు

న్యూఢిల్లీ: 2025 నాటికి భారత జనాభా 1.46 బిలియన్లకు చేరుతుందని అంచనా. ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా భారతదేశం కొనసాగుతుందని ఐక్యరాజ్యసమితి జనాభా నివేదిక వెల్లడించింది. అయితే భారతదేశంలో మొత్తం సంతానోత్పత్తిరేటు ప్రామాణిక రేటు కంటే తక్కువగా ఉందని ఈ నివేదిక పేర్కొంది. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్(యుఎన్‌ఎఫ్ పిఏ) విడుదల చేసిన 2025 ప్రపంచ జనాభా స్థితి నివేదిక లో ద రియల్ ఫెర్టిలిటీ క్రైసిస్ వివరణలో సంతానోత్పత్తి తగ్గడం వల్ల కలిగే భయాందోళనలను విస్మరించి, పునరుత్పత్తి లక్ష్యాలు సాధించడంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చింది.
జనాభా తగ్గడమో, అధిక జనాభాలో నిజమైన సంక్షోభం కాదని పేర్కొన్నారు. నిజమైన లోపం పునరుత్పత్తి యంత్రాంగం లో ఉంది. సెక్స్ పట్ల విముఖత, గర్భనిరోధకం విషయంలో స్పష్టమైన ఆలోచన లేకపోవడం, వివాహం, సంసారం ప్రారంభించడం పై గలస్వేచ్ఛ వ్యక్తిగతంగా తీసుకునే నిర్ణయాల విషయంలో వారి సామర్థ్యాలు పునరుత్పత్తి కి అవరోధంగా పరిణమిస్తున్నాయని నివేదిక పేర్కొంది. జనాభా పెరుగుదల రేటు, సంతానోత్పత్తి, ఆయుర్దాయం, ఎంతకాలం జీవిస్తామనే విషయంలో వచ్చిన కీలకమైన మార్పులను కూడా ఈ నివేదిక సూచిస్తున్నది.భారతదేశ మొత్తం సంతానోత్పత్తి రేటు ప్రతిమహిళకు 1.9 జననాలకు తగ్గిందని, ఇది భర్తీ స్థాయి రేటు (రీప్లేస్ మెంట్ రేట్)కంటే తక్కువగా ఉందని నివేదిక వెల్లడించింది. అంటే సగటున భారతీయ మహిళలు ఒక తరం నుంచి, మరో తరానికి అందించే జనాభా సంఖ్యను తగ్గించడానికి మొగ్గు చూపుతున్నారు. అంటే అవసరమైన దానికంటే తక్కువ పిల్లలను కలిగి ఉన్నారని ఈ నివేదికలో అభిప్రాయపడ్డారు. భారతదేశంలో జననాల రేటు మందగించినప్పటికీ, దేశ యువజనాభా గణనీయంగా ఉంది. 0-14 మధ్య వయస్సు ఉన్నవారు 24 శాతం,10-19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు 17 శాతం
10-24 ఏళ్ల సంవత్సరాల మధ్య ఉన్న యువత 26 శాతం ఉన్నారు. దేశంలోని 68 శాతం జనాభా పనిచేసే వయస్సు అంటే 15- 64 సంవత్సరాల మధ్య వయస్సు గలవారే. పూర్తి స్థాయిలో ఉపాధి, విధానపరమైన నిర్ణయాలద్వారా మద్దతు లభిస్తే లాభదాయకంగా జనాభాను అందించే సూచనలు ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం భారతదేశ జనాభా ప్రస్తుతం 1,463.90 మిలియన్లుగా ఉంది.



భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం. దాదాపు 15 బిలియన్ల జనాభాతో కొనసాగి, %-% దాదాపు 40 సంవత్సరాల తర్వాత తగ్గుదల ప్రారంభమయ్యే ముందు ఈ సంఖ్య 17 బిలియన్లకు పెరుగుతుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేసినట్లు నివేదిక పేర్కొంది. 1960లో భారతదేశ జనాభా 43 కోట్ల 60 లక్షలు. అప్పట్లో సగటున స్త్రీకి దాదాపు ఆరుగురు పిల్లలు ఉన్నారు. అప్పటిలో నలుగురిలో ఒకరి కంటే తక్కువ మంది ఏదో ఒకరకమైన గర్భ నిరోధక పద్ధతులను అనుసరించేవారు.గత కొనని దశాబ్దాలలో మహిళలలో విద్య పెరిగింది. ఆరోగ్య సంరక్షణ, పునరుత్పత్తి విషయాలలో ఆలోచనా ధోరణి మారింది. దీంతో తన జీవితాలను ప్రభావితం చేసే నిర్ణయాలలో మహిళల మాట చెల్లుబాటు పెరిగింది. ప్రస్తుతం భారతదేశంలో సగటు స్త్రీకి ఇప్పుడు ఇద్దరే పిల్లలు ఉన్నారు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారతదేశంలో జనాభా వేగవంతంగా పెరగడానికి ప్రధాన కారణం మధ్య ఆదాయ సమూహాలు. దీంతో జనాభా రెట్టింపు సమయం 79 సంవత్సరాలుగా అంచనావేశారు. భారతదేశం సంతానోత్పత్తి రేటు తగ్గించడంలో గణనీయమైన పురోగతి సాధించింది. 1970లో ఓ కుటుంబంలో దాదాపు ఐదుగురు పిల్లలు ఉంటే,ఇప్పుడు ఇద్దరుగా ఉన్నారు. మెరుగైన విద్య, పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణలో సాధించిన పురోభివృద్ధి ఇందుకు కారణమని ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ సంస్థ భారతీయ ప్రతినిధి అండ్రియా ఎం. వోజ్నర్ అన్నారు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నికోలస్ పూరన్



వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. కేవలం 29 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ షాక్‌కు గురిచేశాడు. ఇది ఎంతో కఠినమైన నిర్ణయమని తన ఇన్‌స్టా ఖాతాలో పేర్కొన్నాడు. తనపై ఎంతో ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపాడు.విండీస్ టీమ్‌లో నికోలస్ పూరన్‌ను ముద్దుగా నిక్కీ పీ అని పిలుస్తుంటారు. విండీస్ తరఫున నికోలస్ పూరన్ 61- వన్డేలు, 106-టీ20లు ఆడాడు. అంతేకాదు టీ20లో విండీస్ జట్టుకు కెప్టెన్‌గానూ వ్యవహరించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ తరఫున ఆడి భారీ ఇన్నింగ్స్‌లతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకున్నాడు. మొత్తంగా చూసుకుంటే, నికోలస్ పూరన్ వన్డేల్లో 1,983 పరుగులు, టీ20ల్లో 2,275 పరుగులు చేశాడు.క్రికెట్ వెస్టిండీస్ నికోలస్ పూరన్‌ను 'గేమ్-ఛేందర్' అని ప్రశంసించింది. క్రికెట్‌కు, వెస్టిండీస్ జట్టుకు కోసం చేసిన అత్యుత్తమ కృష్టికి కృతజ్ఞతలు తెలిపింది. 'డియర్ ఫ్యాన్స్.. చాలా ఆలోచనలు, పరిశీలనల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాను. ఈ ఆట నాకెంతో ఇచ్చింది. ఇంకా ఇస్తూనే ఉంటుంది. ఈ ప్రయాణంలో ఎంతో ఆనందం, ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు ఉన్నాయి. వెస్టిండీస్‌కు ప్రాతినిథ్యం వహించడాన్ని గర్వంగా భావిస్తున్నా. మెరూన్ జెర్సీని ధరించడం, మైదానంలో నిలబడి జాతీయ గీతం ఆలపించడం.. జట్టు కోసం సాయశక్తులా కృషి చేయడం.. ఇవన్ని నాకు ఎంత ముఖ్యమో మాటల్లో చెప్పలేను. వెస్టిండీస్ జట్టుకు సారథ్యం వహించడం ఎప్పటికీ మరిచిపోలేను. అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తాను. నాపై ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు. కష్ట సమయాల్లో అండగా నిలిచారు. నా సక్సెస్‌ను సెలెబ్రేట్ చేసుకున్నారు.నా కుటుంబం, స్నేహితులు, నా సతీమణితో పాటు నా ఈ ప్రయాణంలో నాతో నడిచిన మీకు ధన్యవాదాలు. మీ మద్దతు, నమ్మకం నన్ను నిలబెట్టాయి. నా కెరీర్‌లో అంతర్జాతీయ అధ్యాయం ముగిసినప్పటికీ.. వెస్టిండీస్ క్రికెట్‌పై నాకున్న ప్రేమ ఎప్పటికీ చెక్కు చెదరదు. వెస్టిండీస్ జట్టు మరింత బలంగా మారడంతో పాటు అద్భుతమై విజయాలు అందుకోవాలని కోరుకుంటా.'అని నికోలస్ పూరన్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. నికోలస్ పూరన్ ఫ్రాంచైజీ క్రికెట్‌లో మాత్రమే ఆడనున్నాడు.2016లో పాకిస్థాన్‌తో దుబాయ్ వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన నికోలస్ పూరన్ 106 మ్యాచ్‌లు ఆడి 2275 పరుగులు చేశాడు. ఇందులో 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2019లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ వన్డేల్లోకి అడుగుపెట్టిన నికోలస్ పూరన్.. 61 మ్యాచ్‌ల్లో 1983 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలతో పాటు 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టెస్ట్ క్రికెట్ ఆడకుండానే నికోలస్ పూరన్ 9 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్ ముగిసింది.2019 వన్డే ప్రపంచ కప్‌లో నికోలస్ పూరన్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. 9 మ్యాచ్‌ల్లో 367 పరుగులు చేసి విండీస్ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో శ్రీలంకపై తొలి సెంచరీ సాధించిన పూరన్.. నెదర్లాండ్స్, నేపాల్‌పై మరో రెండు శతకాలు నమోదు చేశాడు. ఈ టోర్నీలో పూరన్ కనబర్చిన అత్యుత్తమ ప్రదర్శనకు ఐసీసీ రైజింగ్ స్టార్ అని పేర్కొంటూ అభినందించింది.టీ20ల్లో వెస్టిండీస్ తరఫున అత్యధిక పరుగులు (2275) సాధించిన ఆటగాడి పూరన్ నిలిచాడు.ఈ క్రమంలో అతను క్రిస్ గేల్ రికార్డును అధిగమించాడు. భారీ సిక్స్‌లు బాదడం.. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో క్షణాల్లో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయడం పూరన్ నైజం. 2024 టీ20 ప్రపంచ కప్ 2024లో పూరన్ 113 మీటర్ల భారీ సిక్సర్ కొట్టాడు.నిక్కీపీ అని ముద్దుగా పిలుచుకునే పూరన్.. టీ20ల్లో వెస్టిండీస్‌కు సారథ్యం కూడా వహించాడు. జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుండగా.. పూరన్ రిటైర్మెంట్ ప్రకటించడం అభిమానులను షాక్‌కు గురి చేసింది.

# బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్..

## 18 మంది సభ్యులతో భారత జట్టు




టీం ఇండియా ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. అక్కడ బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత, భారత జట్టు వైట్ బాల్ క్రికెట్‌లోకి తిరిగి వస్తుంది. ఆగస్టులో, నీలిరంగు జెర్సీలో ఉన్న జట్టు బంగ్లాదేశ్‌తో పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్ కోసం పొరుగు దేశంలో పర్యటిస్తుంది. ఈ సమయంలో, భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 3 వన్డేలతోపాటు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడడనుంది. టీ20 సిరీస్‌లో ఎవరికి అవకాశం లభిస్తుందో అందరూ గమనిస్తూ ఉన్నారు.అందువల్ల బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ ముఖ్యమైనది. ఆ తర్వాత, భారత జట్టు ఆసియా కప్ ఆడాల్సి ఉంది. ఇది సెప్టెంబర్‌లో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో, ఆసియా కప్‌నకు సన్నాహాలను పరిగణనలోకి తీసుకుంటే, జస్ప్రీత్ బుమ్రా కూడా బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో చోటు దక్కించుకోవచ్చు. బుమ్రాకు తరచుగా అగ్రశ్రేణి జట్లతో జరిగే మ్యాచ్‌లకు విశ్రాంతి ఇస్తారని తెలిసింది. కానీ, ఆసియా ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుంటే, అతనిని ఖచ్చితంగా పరిశీలిస్తారు. అయితే, ఆసియా కప్ నిర్వహణ ఇంకా సందిగ్ధంలో ఉంది. కానీ, టోర్నమెంట్ జరిగితే బుమ్రా ఆడగలడు. జస్ప్రీత్ బుమ్రాతో పాటు, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ కూడా స్థానం దక్కించుకుంటారు. ఎందుకంటే వారిద్దరూ సీనియర్ ఆటగాళ్ళు. వీరితో పాటు, తిలక్ వర్మ కూడా చోటు దక్కించుకుంటాడు . దీంతో పాటు, యువ ఫాస్ట్ బౌలర్ అశ్విని కుమార్‌కు అవకాశం లభిస్తుంది. తరచుగా ఐపీఎల్‌లో బాగా రాణిస్తున్న ఆటగాళ్లకు మాత్రమే అవకాశం లభిస్తుందనే విషయం తెలిసిందే. ఈ కారణంగా, అశ్విని కూడా చోటు సంపాదించుకోవచ్చు. అతనితో పాటు, కరణ్ శర్మ కూడా అవకాశం పొందవచ్చు. ఐపీఎల్‌లో ఆడే ముంబై ఇండియన్స్ జట్టులో మొత్తం ఆరుగురు ఆటగాళ్ళు వీరే. మిగిలిన ఆటగాళ్ల గురించి చెప్పాలంటే, బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ లో కేఎల్ రాహుల్ కూడా తిరిగి జట్టులోకి రావచ్చు. 2025ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను తిరిగి వస్తాడని మీడియానివేదికలు పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో అతను బ్యాటింగ్‌తో మంచి ఫామ్‌ను ప్రదర్శించాడు. అతను చివరిసారిగా 2022లో ఆడటం కనిపించింది. టీం ఇండియా ప్రాబబుల్ స్క్వాడ్..అభిషేక్ శర్మ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సంజూ శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, అవేష్ ఖాన్, రవి, సింఘ్‌దీప్, అశ్వినీ కుమార్, అశ్వినీ కుమార్.

# ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్ జాబితాలో ధోనికి చోటు



మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ప్రతిష్టాత్మక ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి చేరాడు, ఇది అతని అద్భుతమైన క్రికెట్ కెరీర్‌లో మరో అద్భుతమైన అధ్యాయాన్ని సూచిస్తుంది. ఈ సంవత్సరం ఈ హెూదా అందుకున్న ఏడుగురు క్రికెటర్లలో ఎంఎస్ ధోని కూడా ఉన్నారని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సోమవారం ప్రకటించింది. వీరిలో మాథ్యూ హెడెన్ (ఆస్ట్రేలియా), హషీమ్ ఆమ్లా (దక్షిణాఫ్రికా) వంటి గొప్పవారు ఉన్నారు. ఈ గౌరవం అందుకున్న తర్వాత ఎంఎస్ ధోని మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ తరాల క్రికెటర్ల సహకారాన్ని గుర్తించే ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో నా పేరు రావడం గౌరవంగా ఉంది. అలాంటి ఆల్ టైమ్ గ్రేట్స్‌తోపాటు నా పేరును చూడటం అద్భుతమైన అనుభూతి. " అని ధోని అన్నారు . ఒత్తిడిలో ధోని సహనం, సాటిలేని నైపుణ్యాలతోపాటు, చిన్న ఫార్మాట్లలో అతని మార్గదర్శక నైపుణ్యాలతో, ఎంఎస్ ధోని ఆటలో గొప్ప ఫినిషర్లు, నాయకులు, వికెట్ కీపర్లలో ఒకరిగా పేరు పొందారని చెప్పుకొచ్చింది. అటువంటి పరిస్థితిలో, ఐసీసీ క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చడం ద్వారా అతన్ని గౌరవించింది. "భారతదేశం తరపున ధోని 17,266 అంతర్జాతీయ పరుగులు, 829 వికెట్లు(వికెట్ల వెనకాల), వివిధ ఫార్మాట్లలో 538 మ్యాచ్‌ల గణాంకాలు అతని ప్రతిభను మాత్రమే కాకుండా అసాధారణమైన స్థిరత్వం, ఫిట్‌నెస్‌ను ప్రతిబింబిస్తాయి" అని ఐసిసి ఒక ప్రకటనలో తెలిపింది.భారత క్రికెట్ సంధి దశలో ఉన్నప్పుడు అద్భుతమైన కెప్టెన్ గా రాణించడాని ఐసీసీ కొనియాడింది. ముఖ్యంగా 2004లో అరంగేట్రం చేసిన ధోనీ.. తన రాకను ప్రపంచానికి చాటాడు. ఆ తర్వాత 2007 వన్డే ప్రపంచకప్ లీగ్ దశలో భారత్ ఇంటిముఖం పట్టడంతో తీవ్రమైన నిరాశ స్థితిలో ఉన్నప్పుడు ధోనీ టీ20 జట్టు పగ్గాలు చేపట్టాడు. తొలిసారిగా నిర్వహించిన ఆ టోర్నీలో అద్భుత ప్రదర్శనతో టైటిల్ ను భారత్ నెగ్గింది. ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై ఉత్కంఠభరిత విజయం సాధించింది. దీంతో కెప్టెన్ గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. ఆ తర్వాత టీమిండియా మరిన్ని శిఖరాలు అధిరోహించడంలో కీలక పాత్ర పోషించాడు. 1983లో వన్డే ప్రపంచకప్ గెలిచాక, మళ్లీ 28 ఏళ్ల తర్వాత టీమిండియా ఆ ట్రోఫీని ధోనీ సారథ్యంలోనే గెలుచుకుంది. ఆ తర్వాత రెండేళ్లకు 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ధోనీ సారథ్యంలో ఎంతోమంది మెరికల్లాంటి క్రికెటర్లు వెలుగులోకి వచ్చారు. రోహిత్ శర్మ, ఆర్పీ సింగ్, రాబిన్ ఉతప్ప, దినేశ్ కార్తీక్ లాంటి వాళ్లు సత్తా చాటారు. ఇక 2019లో అంతర్జాతీయ కెరీర్ కు వీడ్కోలు ప్రకటించాక, ప్రస్తుతం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ఇక తనకు హాల్ ఆఫ్ ఫేమ్ గౌరవం దక్కడంపై ధోనీ ఆనందం వ్యక్తం చేశాడు. తరతరాలుగా మేటి ఆటగాళ్లను ఈ జాబితాలో చోటు దక్కించుకుంటున్నారని, తన పేరు కూడా ఈ లిస్టులో ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నాడు.

# టెస్టు దక్కేదెవరికో

## నేటి నుంచి డబ్ల్యూటీసీ ఫైనల్

### ఆస్ట్రేలియాతో దక్షిణాఫ్రికా అమీతుమీ

**మధ్యాహ్నం 3.00 గం. నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..**



లండన్: చాంపియన్స్ ట్రోఫీ.. ఆ వెంటనే ధనాధన్ ఐపీఎల్‌తో మైమరిచిన క్రికెట్ ప్రేమికుల ముందుకు మరో అద్భుత సమరం రాబోతోంది. సుదీర్ఘ ఫార్మాట్‌కు తలమానికంగా నిలిచే ఐసీసీ వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు రంగం సిద్ధమైంది. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో నేటి నుంచి జరిగే అంతిమ సమరంలో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాతో దక్షిణాఫ్రికా అమీతుమీ తేల్చుకోనుంది. వరుసగా రెండోసారి ఈ తుది పోరుకు అర్హత సాధించిన కమిన్స్ సేన అత్యంత పటిష్టంగా కనిపిస్తోంది. ఈసారీ అదిరే ప్రదర్శనతో మరో డబ్ల్యూటీసీ టైటిల్‌ను ఖాతాలో వేసుకోవాలనుకుంటోంది. అటు ఊహించని రీతిలో తుది పోరుకు అర్హత సాధించిన సఫారీలు తొలి ఐసీసీ టైటిల్‌ను దక్కించుకునేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అలాగే రెండు దేశాలు కూడా తమ తుది జట్లను ఇదివరకే ప్రకటించాయి.అనుభవం అండగా..: ఆసీస్ జట్టులో చాలామంది ఆటగాళ్లకు చివరి ఫైనల్లో ఆడిన అనుభవముంది. అందుకే ఒత్తిడిని తట్టుకుని చాంపియన్‌గా ఎలా నిలవాలో వారికి తెలుసు. ఓపెనర్‌గా ఖవాజాకు తోడు తొలిసారి లబుషేన్‌ను ఆడించనున్నారు. అలాగే కామెరూన్ గ్రీన్ వన్‌డౌన్‌లో సత్తా చాటాలనుకుంటున్నాడు. ఇక స్టీవ్ స్మిత్ నిలకడ, హెడ్ దూకుడు జట్టుకు బలం కానున్నాయి. అలాగే బౌలింగ్‌లో పేస్ త్రయం స్టార్క్, కమిన్స్, హాజెల్‌వుడ్‌లతో పాటు స్పిన్నర్ నాథన్ లియోన్‌ను అడ్డుకోవడం ప్రత్యర్థి బ్యాటర్లకు సవాలే. ఈ నలుగురు కలిపి మొత్తం 1508 టెస్టు వికెట్లు తీయడం విశేషం. కమిన్స్ మరో ఆరుగురిని అవుట్ చేస్తే కెరీర్‌లో 300 వికెట్లు పూర్తి చేస్తాడు.

# పదిహేనేళ్లలో తొలిసారి

## ర్యాంకింగ్స్‌లో టాప్-50 నుంచి బోపన్న అవుట్


న్యూఢిల్లీ: భారత టెన్నిస్ వెటరన్ స్టార్ రోహన్ బోపన్న పదిహేనేళ్లలో తొలిసారిగా ర్యాంకింగ్స్‌లో టాప్-50లో చోటు కోల్పోయాడు. ఫ్రెంచ్ ఓపెన్‌లో నిరాశాజనక ప్రదర్శన కనబర్చిన బోపన్న 20 స్థానాలు చేజార్చుకొని 53వ ర్యాంక్‌లో నిలిచాడు. గతంలో 2015 జూన్‌లో బోపన్న 52వ స్థానంలో నిలిచాడు. 45 ఏళ్ల బోపన్న నిరుడు ఏకంగా డబుల్స్‌లో వరల్డ్ నెంబర్‌వన్‌గా నిలిచి, ఈ ఘనత సాధించిన పెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. ఆరు స్థానాలు ఎగబాకిన యుకీ భాంబ్రీ 35వ ర్యాంక్‌తో భారత్ తరఫున డబుల్స్‌లో నెంబర్‌వన్‌గా కొనసాగుతున్నాడు. డబుల్స్‌లో తెలుగు ఆటగాడు రిత్విక్ బొల్లిపల్లి 72, విజయ్‌సుందర్ 100వ ర్యాంక్‌లో ఉన్నారు. ఇక సింగిల్స్‌లో సుమిత్ నగాల్ ఏకంగా 63 స్థానాలు కోల్పోయి 233వ ర్యాంక్‌లో నిలిచాడు.



# యోగా.. ప్రపంచానికి

## భారతదేశం ఇచ్చిన గిఫ్ట్: చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ సోషల్ మీడియా ద్వారా తన అమూల్యమైన



అభిప్రాయాన్ని పంచుకున్నారు. యోగాను ప్రపంచానికి భారత్ ఇచ్చిన గిఫ్ట్ గా ఆయన పేర్కొన్నారు. జూన్ 21న యోగా దినోత్సవాన్ని అందరూ కలిసి జరుపుకోవాలని చిరు పిలుపునిచ్చారు. ఈ మేరకు మెగాస్టార్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పెషల్ పోస్టు పెట్టారు. "ఫోకస్ వల్ల ఫిట్‌నెస్ పెరుగుతుంది. కానీ, యోగా ఈ రెండింటినీ పెంచుతుంది. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా డేను అందరం కలిసి సెలబ్రేట్ చేసుకుందాం. ప్రపంచానికి మన దేశం ఇచ్చిన బహుమతి యోగా. సరిహద్దులు దాటి దీన్ని సెలబ్రేట్ చేసుకుందాం" అని రాసుకొచ్చారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత రెండింటినీ పెంపొందించడంలో యోగా ఒక సమగ్రమైన మార్గమని ఈ సందర్భంగా చిరంజీవి నొక్కి చెప్పారు. ఇక, యోగాకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా అంతర్జాతీయ యోగా మాసోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో యోగా డేను నిర్వహిస్తున్నారు. దీనిపై ప్రధాని మోదీ కూడా హర్షం వ్యక్తం చేశారు. ఏపీలో యోగా దినోత్సవంపై ప్రజల్లో ఉత్సహాన్ని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని మోదీ అన్నారు.

# గద్దర్ అవార్డుల మొమెంటో విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

దశాబ్దకాలం తర్వాత తెలంగాణ ప్రభుత్వం గద్దర్ పేరుతో సినిమా అవార్డులను ప్రకటించిన విషయం విదితమే. గద్దర్ అవార్డుల విజేతలను ఇదివరకే ప్రకటించిన ప్రభుత్వం, ఈ నెల 14న హైటెక్స్ వేదికగా అవార్డుల ప్రధానోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో గద్దర్ అవార్డుల జ్ఞాపికను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. జ్ఞాపికలో చేతికి రీల్ చుట్టుకున్నట్లుగా ఉండి, పైన చేతిలో డప్పు పట్టుకున్నట్లుగా, ఆ డప్పు మీద తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ముద్రించారు. గద్దర్ గుర్తింపుగా డప్పును ముద్రించినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సినిమాటోగ్రఫీ శాఖ సంయుక్తంగా దీన్ని రూపొందించాయి. 14వ తేదీన జరగనున్న గద్దర్ అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు విజేతలకు జ్ఞాపికలను అందజేస్తారు. ఈ వేడుక కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో హోర్డింగ్‌లను ఏర్పాటు చేయనున్నారు.





## సూపర్ హిట్టు వచ్చినా ఆమెను

# పట్టించుకోరేంటి..?



టాలెంట్ ఉన్నా కూడా కొంతమంది హీరోయిన్స్ కి ఎందుకో పెద్దగా లక్ కలిసి రాలేదు. అయినా సరే వాళ్ల టాలెంట్ తో నెట్టుకొస్తుంటారు. అలాంటి వారిలో ఒకరు చెన్నై చిన్నది ఐశ్వర్య రాజేష్. తెలుగు మూలాలున్న ఈ భామ తమిళ్ లో పుట్టి పెరగడం వల్ల అక్కడ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. సినీ నేపథ్యం ఉన్నా కూడా అవకాశాల కోసం కొత్త వాళ్ల లానే కష్టపడింది. తమిళ్ తో పాటు మలయాళ, కన్నడ సినిమాలను చేస్తూ తెలుగు లో వరల్డ్ ఫేమస్ లవర్ చేసింది. ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల అమ్మడికి లక్ కలిసి రాలేదు. ఐతే ఐశ్వర్యని చూస్తే కట్టు బొట్టు చక్కని తెలుగు అమ్మాయిలానే ఉంటుంది. అందుకే అమ్మడికి లేట్ అయినా సక్సెస్ వచ్చింది. విక్టరీ వెంకటేష్ చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అమ్మడు సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమాలో ఐశ్వర్య రాజేష్ పాత్ర ఆడియన్స్ ని ఖుషి చేసింది. ఐతే ఇన్నాళ్లు తెలుగులో సక్సెస్ లేదు కాబట్టి అవకాశాలు రాలేదు అనుకున్నారు కానీ సంక్రాంతికి వస్తున్నాం లాంటి బ్లాక్ బస్టర్ పడ్డాక కూడా అమ్మడికి మరో ఛాన్స్ రాలేదు. సూపర్ హిట్ కొట్టాక కూడా అవకాశం రాకపోవడం షాకింగ్ గానే ఉంది. ఐశ్వర్య రాజేష్ ప్రస్తుతం తమిళ్ లో 3 సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది. రెండు సినిమాలు సెట్స్ మీద ఉన్నాయి. వీటితో పాటు అమ్మడు ఓ కన్నడ సినిమా చేస్తుంది. తెలుగులో ఇంకా ఇంకా సినిమాలు చేయాలని ఉందని ఐశ్వర్య కోరుతున్నా ఆమెకు సరైన ఛాన్స్ లు మాత్రం రావట్లేదు. ఐశ్వర్య రాజేష్ మాత్రం ఓ పక్క కోలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేస్తూనే తెలుగు నుంచి వచ్చిన ఛాన్స్ లు చేస్తుంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి చేస్తున్న మెగా 157 లో కూడా ఐశ్వర్య రాజేష్ నటిస్తుందని టాక్ నడుస్తుంది. అదే నిజమైతే మాత్రం ఐశ్వర్య పంట పండినట్టే లెక్క. ఆల్రెడీ చిరంజీవి సినిమాలో నయనతార హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఐశ్వర్య రాజేష్ చేసినా సెకండ్ హీరోయిన్ గా చేయాల్సిందే. మరి ఆ ఛాన్స్ కూడా ఉందో లేదో త్వరలో తెలుస్తుంది.


# త్రిప్తి కోసం టాలీవుడ్ ఎదురుచూపులు..!



బాలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసినా సరే యానిమల్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది త్రిప్తి డిమ్రి. ఒక్క సినిమాతో అమ్మడి ఫేట్ మారిపోయింది. బీ టౌన్ హాలిలిట్ బ్యూటీల్లో ఒకరుగా ఆమె సూపర్ ఇమేజ్ తెచ్చుకుంది. యానిమల్ తో కెరీర్ లో జోష్ పెంచుకున్న త్రిప్తి డిమ్రి ఆ నెక్స్ట్ వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. ఇప్పటికే బాలీవుడ్ లో 3 సినిమాల దాకా చేసిన త్రిప్తికి టాలీవుడ్ నుంచి కూడా ఆఫర్లు వస్తున్నాయని తెలుస్తుంది. ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న సినిమాల కోసం కూడా త్రిప్తిని హీరోయిన్ గా అడుగుతున్నారట. ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో సినిమాకు త్రిప్తిని తీసుకునే అవకాశం ఉందని టాక్. అదే కాకుండా మరో రెండు సినిమాల్లో కూడా త్రిప్తికి ఛాన్స్ ఇస్తున్నట్టు ఫిం నగర్ టాక్. అందులో ఒకటి పాన్ ఇండియా సినిమా అని తెలుస్తుంది. త్రిప్తి డిమ్రి తెలుగు ఎంట్రీ కోసం ఆమె ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. యానిమల్ సినిమాతో ఆమెకు వచ్చిన హాలిలిట్ ఇమేజ్ ని కొనసాగించాలని చూస్తుంది త్రిప్తి. టాలీవుడ్ నుంచి వచ్చిన ఆఫర్స్ కూడా తన గ్లామర్ షో కోసమే అన్నట్టుగా తెలుస్తుంది. త్రిప్తి స్కిన్ షోకి తెలుగు ఆడియన్స్ కూడా ఫిదా అయ్యారు. యానిమల్ తో ఆమె సోషల్ మీడియా ఫాలోవర్స్ సంఖ్య పెరిగింది. అంతేకాదు ఆమె చేస్తున్న బాలీవుడ్ సినిమాలకు కూడా సూపర్ బజ్ వస్తుంది. ఇక అమ్మడి ఫోటో షూట్స్ అయితే నెక్స్ట్ లెవెల్ అనిపిస్తాయి. కీరీర్ పరంగా యానిమల్ తో వచ్చిన ఈ హైప్ ని ఏమాత్రం తగ్గకుండా జాగ్రత్త పడుతుంది త్రిప్తి డిమ్రి. తెలుగు ఎంట్రీ ఇస్తే మాత్రం అమ్మడికి ఇక తిరుగు ఉండదని చెప్పొచ్చు. కచ్చితంగా త్రిప్తి టాలీవుడ్ లో టాప్ ప్లేస్ కి వెళ్లే ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతానికి తారక్ నీల్ సినిమాలోనే అమ్మడి పేరు వినిపిస్తుండగా నెక్స్ట్ రాబోతున్న సినిమాల డీటైల్స్ కూడా త్వరలో తెలుస్తాయి. త్రిప్తి ఏం చేసినా సరే ఆమె ఫ్యాన్స్ ఖుషి అవుతున్నారు. అమ్మడి ఫోటో షూట్స్ కి బీభత్సమైన ఫ్యాన్స్ ఉండగా సౌత్ సినిమాల్లో అమ్మడి హవా మొదలైతే మాత్రం పాన్ ఇండియా లెవెల్ లో త్రిప్తి పేరు మారుమోగేలా ఉంటుందని అంటున్నారు.

# మానవ యంత్రంలా చూపించే ప్రయత్నం చేశాం

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కాంబినేషన్‌లో 'వార్ 2' చిత్రం రానున్న సంగతి తెలిసిందే. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్‌తో ఒక్కసారిగా అంచనాలు అమాంతం పెరిగాయి. ఇక ఈ టీజర్‌లో ఎన్టీఆర్ లుక్స్, స్టైలింగ్ గురించి అందరూ మాట్లాడుకున్నారు. ఇక తన కాస్ట్యూమ్స్‌కి, తన పని తనానికి వచ్చిన ప్రశంసలు, అభిమానుల నుంచి వచ్చిన ప్రేమను చూసి 'వార్ 2' కాస్ట్యూమ్ డిజైనర్ అనైతా ష్రాఫ్ అడజానియా ఆశ్చర్యపోయారు. దేశంలోనే అత్యుత్తమ స్టైలిస్ట్‌గా గౌరవించబడే అనైతా ఈ మేరకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. "వార్ 2'లో మొదటిసారి ఎన్టీఆర్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనతో పని చేయడం పూర్తిగా సంతోషాన్ని ఇచ్చింది. ఆయన సెట్స్‌లోకి ఎంట్రీ ఇస్తే ఆ ఎనర్జీ అంతా అందరిలోకి వచ్చేస్తుంటుంది. ఆయనలో ఏదో తెలియని ఆకర్షణ శక్తి ఉందనిపిస్తుంది. తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఎంతో ఉల్లాసంగా ఉంచుతారు. ఆపై అతను పోషిస్తున్న పాత్రలో ఎన్నో రకాల లేయర్స్ ఉంటాయి. అందుకే ఎన్టీఆర్ కోసం చాలా లుక్స్ డిజైన్ చేశాం. ఆయన పాత్రలోని స్వభావాన్ని ప్రతిబింబించేలా కాస్ట్యూమ్స్ డిజైన్( చేశాం. ఓ లక్ష్యంతో, ఉద్దేశ్యంతో పనిచేసే మానవ యంత్రంలా చూపించే ప్రయత్నం చేశాము"అని అన్నారు. ఆదిత్య చోప్రా నిర్మాణంలో అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన చిత్రం 'వార్ 2'. కియారా అద్వానీ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషించారు. ఆగస్టు 14న హిందీ, తమిళం , తెలుగు భాషలలో వార్ 2 భారీ ఎత్తున విడుదల కానుంది.



# మాల్దీవ్స్ టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినాకైఫ్



బాలీవుడ్ నటి కత్రినాకైఫ్‌ను మాల్దీవులు తన గ్లోబల్ టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. ఈ విషయాన్ని మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నియామకంపై కత్రినా కైఫ్ ఆనందం వ్యక్తం చేశారు. మాల్దీవులు ఒక అందమైన స్వర్గధామంలాంటిది. ప్రకృతి, ప్రఖ్యాతి, ప్రశాంతత కలబోతగా కనిపించే ఈ దేశాన్నికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇక పర్యాటకులను ఆకర్షించేందుకు విజిట్ మాల్దీవ్స్ పేరుతో ప్రత్యేక సమ్మర్ సేల్ ప్రచారాన్ని తాజాగా ప్రారంభించింది. ఇందులోభాగంగానే కత్రినా కైఫ్ మాల్దీవుల రాయబారిగా ఎంపిక చేసినట్లు తెలిపింది. ఈ ప్రకటన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాల్దీవుల పర్యటనకు నెల రోజుల ముందు రావడం విశేషం.

# తాజాగా మరో వివాదంలో 'కన్నప్ప'.. క్లారిటీ ఇచ్చిన విష్ణు



మంచు విష్ణు ప్రధాన పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కన్నప్ప' ఈ సినిమా తాజాగా ఓ వివాదంలో చిక్కుకుంది. సినిమాలో బ్రహ్మానందం, సప్తగిరి పోషించిన పాత్రల పేర్లు తమ మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని ఓ వర్గం ఆందోళన చేపట్టింది. సినిమాలో పేర్లను తొలగించకపోతే.. సినిమా విడుదలను అడ్డుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. గుంటూరులో జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో కూడా ఆందోళన చేపట్టారు. తాజాగా ఈ వివాదంపై హీరో మంచు విష్ణు స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయకుండా సినిమాను తెరకెక్కించామని ఆయన అన్నారు. సినిమా విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నామని.. హిందూ సంప్రదాయాలను గౌరవిస్తూ.. ఆ పరమశివుడిని భక్తితో చూపించామని ఆయన పేర్కొన్నారు. సన్నివేశాలు తెరకెక్కించే ముందు ప్రతి రోజు భక్తితో పూజలు చేశామని.. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నామని అన్నారు. సినిమా స్క్రిప్ట్ దశలో ఉన్నప్పుడే వేదాధ్యయనం చేసిన వారితో పాటు, పలువురు ఆధ్యాత్మిక వేత్తల నుంచి సూచనలు తీసుకున్నామని తెలిపారు. భక్తి తత్వాన్ని వ్యాప్తి చేయడమే కన్నప్ప సినిమా వెనుక ఉన్న అసలు ఉద్దేశమని.. అంతేకానీ, వివాదాలు కాదని అన్నారు. సినిమా విడుదల అయ్యే వరకూ ప్రతీ ఒక్కరు ఓపికతో ఉండాలని.. విడుదలకు ముందే ఓ నిర్ణయానికి రాకండి అంటూ విజ్ఞప్తి చేశారు.